# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 29, అక్టోబర్ 2023 16 పేజీలు


## కన్నుల పండుగగా

# మహారథోత్సవం




**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :** శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం 5 గంటలకు హోమము నిర్వహించారు. స్వామి వారిని ఉదయం 6 గంటల నుండి రథంపై భక్తులకు స్వామి వారి దర్శనం 2 గంటల వరకు ఇచ్చారు. చంద్ర గ్రహణం ఉన్నందున రథోత్సవం మధ్యాహ్నం 3.15 గంటలకు రథోత్సవం పురవీధులో కూడా నిర్వహించారు. ఏడు కొండల వాడ వెంకట రమణ అంటూ భక్తులు స్వామి వారి రథాన్ని ప్రారంభించారు. భక్తుల కోలాట నృత్యాలు, భజనల మధ్య శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. ఉదయం రథంపై స్వామి వారిని మున్సిపల్ చైర్‌పర్సన్ జింద కళ చక్రపాణి దర్శనం చేసుకొని అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### అసెంబ్లీ ఎన్నికలకు పక్కా ప్రణాళికతో

# పారదర్శకంగా నిర్వహించాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ సాధారణ ఎన్నికలను పక్కా ప్రణాళికతో పారదర్శకంగా నిర్వహించి, విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు.

## ప్రచార హోరులో

# నాయకులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రచార హోరులో భాగంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం పెరుగుతుంది. జగిత్యాల జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉండగా మూడు ప్రధాన పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులను శుక్రవారంతో టిక్కెట్ల ఖరారు ముగిసింది. ఎన్నికల నియమావళి అమలులోకి రావడంతోనే ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులలో అలజడి మొదలై వ్యూహాలు రచిస్తూ ప్రచారానికి పదును పెడుతున్నారు.

- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం
- ఇంటింటా తిరుగుతున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులు
- బిజెపి అభ్యర్థులు ఇంటింటా ప్రచారం వెనుకంజ
- టిక్కెట్ల కేటాయింపు అలస్యమే కారణం
- మూడు నియోజకవర్గాల్లో మూడు ప్రధాన పార్టీల టిక్కెట్ల కేటాయింపు పూర్తి


2 లో..


## బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో

# కరీంనగర్ జీవన ప్రమాణాలు పెరిగాయి

### ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి గంగుల




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కరీంనగర్ జీవన ప్రమాణాలు పెరిగాయని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కరీంనగర్‌లోని తిరుమల్ నగర్ కాలనీ ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హాజరయ్యారు.

# కన్నుల పండుగగా మహారథోత్సవం





మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్దదైన రథంపై స్వామి వారు దర్శనం ఇచ్చారు.వేల సంఖ్యలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ శాఖ అధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మున్సిపల్ రెవిన్యూ, మెడికల్ అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. చంద్ర గ్రహణం సందర్భంగా ఆలయం మూసివేశారు. ఈ కార్యక్రమంలో అలయ ఈవో మారుతిరావు, చైర్మన్ విఠల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు,సంగీతం శ్రీనివాస్, నాగరాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్లలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం : బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్

**కోరుట్ల, ప్రభాతవార్త:** ఈ శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తున్నామని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు అన్నారు. పట్టణంలోని కావేరి గార్డెన్‌లో బీఆర్ఎస్ మండల బూత్ స్థాయి సమావేశం శనివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సర్పంచ్‌లు ఎంపీటీసీలు, కార్యకర్తలు నెల రోజుల పాటూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రచార హోరులో నాయకులు

మొదటి పేజీ తరువాయి..

ఎన్నికల కమీషన్ 2023 అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం, దీంతో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చింది. ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు ప్రతి విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. దీంతో ప్రతి రోజు తనికిలలో లక్షల రూపాయలు, అక్రమ మద్యం దొరకడంతో పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. జగిత్యాల జిల్లాలో మూడు నియోజక వర్గాలు ఉన్నాయి అందులో జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి, నియోజకవర్గాలు, జగిత్యాల నియోజకవర్గంలో 2,26635, కోరుట్ల 2,36,726, ధర్మపురి 2,24,591 మంది ఓటర్లు ఉన్నారు. ఈనేపథ్యంలో జిగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి, ధర్మపురి లక్ష్మణ్ కుమార్‌లను అభ్యర్థులుగా ప్రకటించగా , రెండవ దపాలో కోరుట్ల నియోజక వర్గ అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావు ను అధిష్టానం ప్రకటించింది . . బిఆర్ఎస్ జగిత్యాల నియోజక వర్గ అభ్యర్థులుగా వైద్యులు సంజయ్ కుమార్, ధర్మపురి కొప్పుల ఈశ్వర్, కోరుట్ల వైద్యులు సంజయ్ లను ప్రకటించగా బిజెపిలో జగిత్యాల అభ్యర్థిగా బోగ శ్రావణి, కోరుట్ల దర్మపురి అరవింద్, ధర్మపురి అభ్యర్థిగా ఎస్ కుమార్ లను ప్రకటించారు. కాగా జిల్లాలో మూడు నియోజక వార్గలలో మూడు ప్రధాన పార్టీలలో అభ్యర్థులకు టికెట్లు కేటాయించడంతో త్రిముక పోరు మోదలైంది, ఈ నేపథ్యంలో జగిత్యాల రూరల్, సారంగాపూర్ , బీర్‌పూర్, రాయికల్, తో పాటు, జగిత్యాల పట్టణంలోని 48 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థి తాపర్తిజీ వన్ రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి వైద్యులు సంజయ్ కుమార్ లు ఉదయం, సాయంత్రం ప్రచారాలు మొదలు పెట్టారు. బిజెపిలో ఆశావాహులు ఎక్కువగా ఉండగా ఎవరికి టికెట్ దక్కుతుందోనని ఉత్కంగతో ఉండగా జగిత్యాలలో బిజెపి అభ్యర్థిగా బోగ శ్రావణి బిజెపి టికెట్ రావడంతో నే ప్రచారం ముమ్మరం చేసింది. దీంతో జగిత్యాల టౌన్ రాయికల్, జగిత్యాల రూరల్ గ్రామాలలో తీవ్రంగా ప్రచారాలు మొదలు పెట్టింది. కాగా ధర్మపురి కా ంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి లక్ష్మణ్ కుమార్, బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ గ్రామాలలో ప్రచారం ఉధృతం చేశారు. బిజెపి అభ్యర్థి ఎస్ కుమార్ కు బిజెపి అధిష్టానం టికెట్ల కేటాయింపు ఆలస్యం కావడంతో ఇప్పటికి ప్రచారం మొదలు పెట్టలేదు. అంతే కాకుండా కోరుట్లలో బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ ప్రచారం మొదలు పెట్టగా, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల టికెట్లు ఆలస్యం కావడం అందరికి తెలిసిందే. మూడు రోజుల క్రితం బిజెపి టికెట్ దర్మపురి అరవింద్‌కు కేటాయించగా, కాంగ్రెస్ టికెట్ శుక్రవారం జువ్వాడి నర్సింగరావుకు కేటాయించారు. దీంతో వారు ప్రచారానికి సిద్దమవుతున్నారు. మూడు నియోజక వర్గాలలో ప్రధాన పార్టీల అభ్యర్థుల టికెట్ల కేటాయింపు పూర్తి కావడంతో వారి ద్వితీయ శ్రేణి నాయకులతో ప్రచారానికి సిద్దమవుతున్నారు. కాని జగిత్యాల, కోరుట్లలో బిజెపిలో ఆశావాహులు టికెట్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని అదిష్టానం టికెట్లు కేటాయించే టపుడు టికెట్ కోసం ప్రయత్నించిన ఆశావాహులను ఎమాత్రం సంప్రదించకుండా టికెట్లు కేటాయించడంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కాగా ఇప్పటికి టికెట్లు పొందిన అభ్యర్థులకు మద్దతు తెలుపుతారో లేదో తెలియదు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు పట్టణ అర్బన్, రూరల్ మండలాల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరు సైనికుని వలే పని చేస్తు, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు వాటి అమలు, ప్రజలకు తెలుపాలన్నారు.ఎన్నికల గడువు దగ్గర పడుతుండడంతో అభ్యర్థులలో అలజడి మొదలై ప్రచారాలు ముమ్మరం చేస్తున్నారు. పోటా పోటీలుగా వారి వారి మెని ఫెస్టోల హమీలు వివరిస్తు ముందుకు సాగుతున్నారు.అంతే కాకుండా కొందరు ఇండి పెండెంట్లుగా నామినేషన్లు వెయడానికి సిద్దగా ఉన్నట్లు సమాచారం,అంతే కాకుండా ఎన్నికల కమిషన్ నిభందనలు కట్టు దిట్టం చేయడంతో అభ్యర్థులు ప్రచారాలలో అచితూచి అడుగులు వేస్తున్నారు. అధికారులు ఎలాంటి పొరపాట్లు జరుగకుండా, ఎన్నికల కమిషన్ నిభందనల మేరకు కట్టు దిట్టంగా వ్యవహరించడం జరుగుతుందని వాపోతున్నారు. కాగా రోజు రోజుకు ప్రచారాల వేడి ఎక్కువగానే పెరుగుతుండడంతో అభ్యర్థులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తు మహిళలను, కులసంఘాలను, యువతను, నిరుద్యోగులను ఇలా ప్రతి ఒక్కరిని కలుసుకుంటు ఓట్లు అభ్యర్థిస్తు ఎత్తుకు పైఎత్తులు వేస్తు ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

### అసెంబ్లీ ఎన్నికలకు పక్కా ప్రణాళికతో

# పారదర్శకంగా నిర్వహించాలి




మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ శనివారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు, రిటర్నింగ్ అధికారులతో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధత, ఫామ్ 6, 7, 8 ఎలక్టోరోల్, జెండర్ రేషియో, పోలింగ్ కేంద్రాలు, చెక్ పోస్టులు, ఇతర ఎన్నికల ఏర్పాట్ల నిర్వహణపై జిల్లా వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాల్లో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిఈవోకు జిల్లా ఎన్నికల అధికారులు వివరించారు. సిఈవో వికాస్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని నియోజక వర్గాల వారీగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివరాలను, రాజకీయ పార్టీలట నుంచి కూడా సలహాలను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో సమీక్షించుకోవాలని, సి విజిల్ యాప్ గుర్తించి, స్వీప్ కార్యక్రమాల ద్వారా గ్రామ స్థాయిలోని ప్రజల వరకు తీసుకెళ్లి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గతంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన ప్రాంతాలపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించి పోలింగ్ శాతం పెంచే దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రజలకు ఓటు ప్రాధానన్యతను గురించి వివరిస్తూనే, వికలాంగులు, 80 సంవత్సరాలు పైబడి పోలింగ్ కేంద్రానికి రాలేని వారికి కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేయాలని అన్నారు. పోలింగ్ రోజు మరింత కట్టుదిట్టగా వ్యవహరించాలని, ఎన్నికల సామాగ్రి అప్పగింత, తరలింపులో సమస్యలు తలెత్తకుండా చూసుకోవలని, సిఈవో కార్యాలయానికి ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, డిఐజికె రమేష్ నాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారులు ప్రవుల్ దేశాయ్, యాస్మిన్ బాషా, ముజమ్మిల్ ఖాన్, కెమ్యా నాయక్, రామగుండం సిపి రెమా రాజేశ్వరీ, ఎస్పీలు, రిటర్నింగ్ అధికారులున్నారు.

### బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో

## కరీంనగర్ జీవన ప్రమాణాలు పెరిగాయి

మొదటి పేజీ తరువాయి..

మాజీ కార్పొరేటర్ నలువాల రవీందర్ పుష్పగుచ్చం అందించి, మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు శాలువాలతో మంత్రి గంగులను సత్కరించారు. మానేరు రివర్ ఫ్రంట్‌ను అద్భుతకట్టడంగా తీర్చిదిద్దనున్నామని మంత్రి తెలిపారు. వర్షాకాలంలోనూ నీటి సమస్యలతో సతమతమయ్యే వాళ్లమని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటి సమస్య పోయిందన్నారు. విలువైన ఓటును బీఆర్ఎస్ పార్టీకి వేసి అభివృద్ధిని కొనసాగించాలని సూచించారు. వేల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను అయోమయంలోకి నెట్టివేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లై చైర్మన్ రవీందర్ సింగ్, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## శిలాఫలకం ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు..



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శిలాఫలకం ధ్వంసం చేశారు. గత పాలకవర్గం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నేరెళ్ళ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మడిపల్లి గ్రామంలోని పెద్ద చెరువులో చేపట్టిన మిషన్ కాకతీయ పనుల సందర్భంగా సంబంధిత ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితి ఏర్పడింది. గతంలో సైతం మాజీ సర్పంచ్ నేరెళ్ళ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్ హయంలో మడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాంతినగర్ కాలనీ సమీపంలో గల ఫీడర్ ఛానల్ నిర్మాణ పనుల సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలాకాన్ని ధ్వంసం చేసిన సంఘటనలు ఉన్నాయి. ఫీడర్ ఛానల్ నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా అప్పటి సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. అదే అలుసుగా భావించిన వ్యక్తులు మరోసారి శుక్రవారం రాత్రి మిషన్ కాకతీయ పనుల సందర్భంగా పెద్ద చెరువు కట్టపై నిర్మించిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసి గ్రామంలో అలజడి వాతావరణం సృష్టించారు. శిలాఫలకం ధ్వంసం చేసిన వ్యక్తులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు కోరుచున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కమాన్‌పూర్ సింగిల్‌విండో చేర్మన్ భాస్కర్‌రావు

**కమాన్‌పూర్ - ప్రభాతవార్త**

కమాన్‌పూర్ సింగిల్‌విండో చైర్మన్ బిఆర్ఎస్ నాయకుడు ఇనగంటి భాస్కర్‌రావు శుక్రవారం రాత్రి ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఈ మేరకు భాస్కర్‌రావుకు శ్రీదర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీద్వారనే సాధ్యమవుతుందని ఈమేరకు భాస్కర్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్తి శ్రీదర్‌బాబు గెలుపుకోసం శాయశక్తుల కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాం గ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు వైనాల రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థిగా విశ్వాసనీయతను పెంపొందించుకోవాలి



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణ రావు సభలో మాట్లాడిన అంశాలను ఖండిస్తూ శనివారం పోత్కపల్లి ప్రెస్ క్లబ్ లో మీటింగ్ నిర్వహించారు. గ్రామంలో జరిగిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు గతంలో కాంగ్రెస్ పార్టీ చేసినట్లుగా విజయ రమణ రావు చెప్పడం జరిగిందని, గతంలో తాను శాసన సభ్యునిగా గ్రామానికి చేసిన ఒక్కపనిని కూడా చెప్పకపోవడం వాళ్ళ పనితనానికి నిదర్శనం అని అన్నారు. గొప్పగా చెప్పుకుంటున్న మానేరు నుండి తాగునీటి కోసం 18 లక్షలతో ఏర్పాటు చేసిన పథకం పూర్తిగా ధ్వంసమై కనీసం వరుసగా వారం రోజులు కూడా గ్రామంలోని ప్రజలు తాగునీటిని వినియోగించుకోలేకపోయారు. ప్రారంభమైన కొద్ది రోజులకే అదిపూర్తిగా ధ్వంసమై ప్రభుత్వ వ్యయం పూర్తిగా మానేరులో కలిసిపోయిందని, 2009 - 2014 వరకు పెద్దపల్లి శాసన సభ్యునిగా కొనసాగిన విజయ రమణ రావు గూడెం గ్రామానికి చేసింది శూన్యం. తాను నిజంగా అభివృద్ధి చేసినట్లయితే ఎన్ని కోట్ల నిధులను గ్రామానికి తీసుకొచ్చారు అనే దాని మీద చర్చకు మేము సిద్ధం అంటూ సవాల్ విసిరారు. దాసరి మనోహర్ రెడ్డి హయంలో జరిగిన అభివృద్ధిని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఈ సవాల్ ను స్వీకరించి గ్రామంలో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. శాసన సభ సభ్యత్వం కోసం పోటీ పడుతున్న విజయ రమణ రావు మాటల తీరు సరిగా లేదని, ఒక శాసన సభ్యుడిగా ఉండాల్సిన కనీస సభ్యత కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్, రైతు బంధుసమితి గ్రామ కో ఆర్డినేటర్ రేగుల సంపత్, యూత్ అధ్యక్షులు బెదుగం నాగముని, రైతుబంధు సమితి సభ్యులు తిప్పారపు రాజేందర్, తిప్పారపు మహేష్, నల్ల మల్లారెడ్డి, రమణ, ఎర్ర రమేష్, మధునయ్య లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన శాసన మండలి చీఫ్ విప్ అనుచరులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. శాసన మండలి చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు అనుచరులు బిఆర్ఎస్‌ను వీడి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో పెగడ రమేష్, రేగుంట అశోక్ గౌడ్, మండల సత్యనారాయణ రెడ్డి, ఎండి.ఇక్బాల్, కటికెనపల్లి రవి, శ్రీనివాస్ రెడ్డి, షేక్ ఫాహిమ్, కీర్తి రాజయ్యలు ఉన్నారు. వీరు టిపిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థి చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలందరూ సైనికుల్లా పని చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంట రమేష్, అమిరిశెట్టి సతీష్, అస్లాం తదితరులున్నారు.



## గడగడపకు కాంగ్రెస్ పార్టీ

**పెగడపల్లి - ప్రభాతవార్త :**

మండలంలోని నర్సింహునిపేట, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాలలో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ అధ్వర్యంలో గడగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మార్కెట్ కమిటి మాజీ మండల అధ్యక్షులు ఓరుగల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, నాయకులు చాట్ల భాస్కర్, గోగూరి సతీష్ రెడ్డి, పటేల్ సత్యనారయణ రెడ్డి, కొండ మధుసూదన్, జీలా రాకేష్ యాదవ్, వద్లూరి ప్రవీణ్‌కుమార్, సుంకరి రవి, మాదారపు శ్రీధర్ రావు, కొండ రామగౌడ్, అశోక్ రెడ్డి, ఎల్లయ్య, చంద్రయ్య, తౌటు గంగాధర్,మధుకర్, నాంపెల్లి, సతీష్ గౌడ్, శేఖర్, శ్రీనివాస్, రాయమల్లు తదితరులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు


## తనిఖీల్లో బంగారం పట్టివేత...

**తిమ్మాపూర్,ప్రబాత వార్త:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ యం.డీ,ఎస్సై ప్రమోద్ రెడ్డి ఆద్వర్యంలో రేణికుంట శివారులో తనిఖీల్లో 150 గ్రాముల బంగారు ఆభరణాలు పట్టుకున్నారు.ఎలాంటి ఆధారాలు చూపకపోడంతో సీజ్ చేసి ఎన్నికలఅధికారులకు అప్పగించినట్టు ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలపారు.

## గుడుంబా తయారీ కేంద్రాల పై పోలీసుల దాడులు..

### తయారీదారులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ ఎస్సై డి. అంజనేయులు



**కోనరావుపేట,ప్రభాతవార్త**

గుడుంబా తయారీ కేంద్రాల పై దాడులు చేసి,తయారీ సామాగ్రి పట్టుకున్నట్లు ఎస్సై డి.అంజనేయులు పేర్కొన్నారు. శనివారం కోనరావుపేట మండలం కమ్మరిపేట తండాలో టాస్క్ ఫోర్స్,పోలీస్‌లు కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబా తయారీ చేస్తున్నారనే పక్కా సమాచారం మేరకు కేంద్రాల పై దాడులు చేయగా, 20 కిలోల ఇప్ప పువ్వు,5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నామన్నారు. గుడుంబా తయారు చేసేవారు మాలోతు సుగుణ, మాలోతు మంగ్లీ, మాలోతు సుశీల, మాలోతు దేశ్యా వారి పై కేసు నమోదు చేసి, తహసీల్దార్ విజయప్రకాష్‌రావు ఎదుట బైండోవర్ చేశామని ఎస్సై డి.అంజనేయులు వివరించారు.

## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మంథని - ప్రభాతవార్త**

మంథని మండలంలోని వివిధ గ్రామాలనుండి మంథని మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు శనివారం ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీదర్‌బాబు నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలలోని గోపాల్‌పూర్, లక్కేపూర్, పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన దాదాపు 200మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాం గ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల బానయ్య, కుడుదుల వెంకన్న, జనగామ నర్సింగారావు, మంథని మండల ప్రచార కనీ ్వనర్ శ్రీనివాస్, కోటేష్, పర్వతాలు యాదవ్,తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బిఎస్పిలో చేరిన పెద్దపల్లి మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాటూరి దుర్గయ్య

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** బిఎస్‌పి పెద్దపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో పెద్దపల్లిలోని ఆమె స్వగృహంలో హరిపురం మాజీ ఎంపిటిసి మాటూరి రవి ఆధ్వర్యంలో పెద్దపల్లి మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాటూరి దుర్గయ్య, అంబేద్కర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌తోపాటు సుద్దాల సాగర్, మాటూరి మణిరత్నం, బండ లక్ష్మయ్య, మహేందర్, గుర్రంపల్లి గ్రామ యువత మామిడి రవితేజ, తొగరి శరత్ తేజ, పడి మహేందర్ రెడ్డి, పల్లె తిరుపతి రెడ్డితోపాటు పలువురు యువకులు బిఎస్‌పిలో చేరారు. ఈ సందర్భంగా వారికి దాసరి ఉష శనివారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లిలో బిఎస్పీ విస్తృతంగా గెలుపు దిశగా పయనిస్తుందని, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల బూటకపు మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదల అరుణ, బీఎస్పీ నాయకులు మాటూరి రవి, రాచర్ల నవీన్, శ్రీనివాస్, ఐలయ్య తదితరులున్నారు.

## శ్రీధర్‌బాబు పై పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే అసత్యపు ఆరోపణలు

### బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



రామగిరి–ప్రభాతవార్త

మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పై రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే అసత్యపు ఆరోపణలు, చిన్నపిల్లలతో రాజకీయాలు చేయడం బీఆర్ఎస్ నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనం అని బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. మండలంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు రొడ్డ బాపు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం అడవి ముత్తారం మండలంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మంథని బీఆర్ఎస్ నాయకుడు తమ నాయకుని మీద తప్పుడు నేరారోపణ చేస్తూ, కులాన్ని ఉద్దేశించి పాట పాడించడం అదికూడా అభంశుభం తెలియని పసిపిల్లలతో పాట రూపంలో పాడించడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. పసి హృదయాలలో విషభీజాలను నాటడం, సమాజాన్ని కులం పేరుతో విభజించే కుట్రలు చేయడం, సాక్షాలు లేని కారణంగా ఎప్పుడో క్లోస్ అయిన కేసును తెరపైకి తెచ్చి పాటలు పాడించడం రాజకీయ వ్యభిచారమే అవుతుందని అన్నారు. గెలుపు కోసం ఏ స్థాయికైనా దిగజారడానికి బీఆర్ఎస్ నాయకులు సిద్ధమని ఈ ఒక్క సంఘటనతో ఋజువయ్యిందని ఆరోపించారు. అదేవిధంగా గతంలో శ్రీధర్‌బాబు మీద ఆరోపించబడిన గంజాయి కేసులో సరైన సాక్షాదారాలు దొరకనందున అసలు గంజాయి పెట్టబడిన దాఖలాలు లేనందున సదరు కేసును కోర్టు మూసివేస్తూ శ్రీధర్‌బాబు మీద కేసును క్లోస్ చేయడం జరిగిందన్నారు. అయినప్పటికి బీఆర్ఎస్ నాయకులు కేవలం రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలన్నా దురుద్దేశంతో వివిధ వేధికలమీద అవే ఆరోపణలు పదేపదే చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించడానికి చేస్తున్న నీచ రాజకీయాలను మానుకోవాలని హెచ్చరించారు. ఈ క్రమంలో మొన్న అడవి ముత్తారంలో పాడించిన పాటమీద పూర్తిస్తాయి విచారణ జరిపించాలని, కులాల పేరుతో ఓట్లు అడుగుతూ, కులాలను రెచ్చగొట్టేవిధంగా పాటలు పాడిస్తూ, పత్రికా ప్రకటనలు చేస్తూ తప్పుడు నేరారోపణలు చేస్తూ శ్రీధర్‌బాబు పరువుకు భంగం కలిగిస్తున్న, చిన్న పిల్లలను రాజకీయ అవసరాల కోసం వాడుకుంటున్న బీఆర్ఎస్ నాయకుల మీద సభా నిర్వాహకులమీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమీషనర్ కు, జాతీయ బాలల హక్కుల కమీషనర్ కు ఫిర్యాదు చేయుచున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు, మహిళా నాయకులు పాల్గోన్నారు.

# కోరుట్ల వార్త

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో బోయ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి నాయకులతో కలిసి బోయ వాల్మీకి సంఘం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రామాయణాన్ని రాసిన గొప్ప మహానీయుడు వాల్మీకి అని కొనియాడారు. వాల్మీకి రచనలు, ఆయన చూపిన మార్గం అనుసరణీయమన్నారు. వాల్మీకి జయంతి వేడుకలను కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని, ఆయన ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయ వాల్మీకి సంఘం సభ్యులు కంసాని లింగం, రాసురి నర్సారెడ్డి, నర్రా లక్ష్మి, సురేష్, గంగారెడ్డి, రాజలింగం, నర్సయ్య, అంజయ్య, మహేష్, చంద్రం, రవితేజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

### మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబుకు వినతి

మంథని – ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత వ్ం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలో మున్నూరుకాపు కారో ్పరేషన్‌నుఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రూ.5వేల కోట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ మున్నూరు కాపు డివిజన్ అధ్యక్షుడు పార్వతి కిరణ్, ఉపాధ్యక్షుడు బాసాని తిరుపతి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ ఎమ్మెలే ్య శ్రీధర్‌బాబుకు వినతి పత్రం అందించారు. ఈమేరకు మున్నూరు కాపు సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మాణంచేసిన వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్రంలో సుధీర్గ కాలంగా మున్నూరు కాపు కార్పోరేషన్‌నుఏర్పాటు చేయాలని డిమాండ్ ఉందని ప్రస్తుత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో దీనిని పొందుపర్చాలని వారు కోరారు. కోకాపేటలో ప్రభుత్వం కేటాయించిన 5ఎకరాల స్థలం రూ. 5కోట్లు ఏమాత్రం సరిపోవటం లేదని జనాభా ప్రాతిపతికన రూ. 10కోట్లు కేటాయించాలని వారు కోరారు. ప్రతి జిల్లాలో మున్నూరు కాపు భవనాలకు స్థలంతో పాటు రూ.2కదోట్లు కేటాయించాలన్నారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గం



కేంద్రంలోను మండల కేంద్రంలోనూ కాపుసంఘం భవనంతో పాటు 1ఎకరం స్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల మున్నూరు కాపు అధ్యక్షుడు తూండ్ల రమేష్, డివిజన్ మీడియా కనీ ్వనర్ ఇనుముల సతీష్, నాయకలు కుదుదుల వెంకన్న, లైశెట్టి రాజు, ఆకుల శ్రీనివాస్, రమేష్, తొట పాపయ్య, కూర కోటేష్, దుబాసి రవిందర్ తదితరులు పాల్గొన్నారు. భూమిని

## ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం మూసివేత



ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక సమేత మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఆలయ అధికారులు ప్రధాన అర్చకులు తలుపులు వేసి మూసివేశారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య మాట్లాడుతూ... శనివారం పాక్షిక చంద్రగ్రహణం ఉన్నందున శనివారం మధ్యాహ్నం 1 గంటలకు తలుపులు వేసి ఆలయాన్ని మూసివేయడం జరిగిందని, తిరిగి ఆదివారం సంప్రోక్ష కార్యక్రమం అనంతరం ఉదయం 8 గంటల నుండి భక్తులకు పున: దర్శనం ఉంటుందని, దీనికి భక్తులు సహకరించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు డి. వీరభద్రయ్య, భవాని, పంతాక్షరి గంగాధర్, ఆలయ అధికారులు రత్నాకర్, భాస్కర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

### గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



మంథని – ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామస్థాయి నుండి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికునిలా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించాలని ఏఐసిసి కార్యదర్శి మంథని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం రాత్రి మంథని పట్టణంలోని నృశింహకిరణ్ గార్డెన్స్‌లో నిర్వహించిన నియోజకవర్గం బూత్‌స్థాయి ఏజెంట్ల సమావేశంలో ఏఐసిసి కోఆర్డినేటర్ మోహన్‌జోషి తో కలసి ఆయన మాట్లాడారు. కాం గ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లే విధంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని గ్యారెంటీ పథకాల్లో ఉన్న మహాలక్ష్మి పథకం, గ్యాస్ సిలెండర్ ధర, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం లాంటివి ప్రజలకు ముఖ్యంగామహిళలకు అవగాహన కల్పించాలన్నారు. రానున్న నెల రోజుల పాటు ప్రతి కార్యకర్త ఒక యజ ్ఞంలా ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా బూత్‌స్థాయి ఏజెంట్లు ఎన్నికల సమయంలో ఏవిధంగా వ్యవహరించాలో వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ ప్రతినిదులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ పథకాలతో మహిళలకు ప్రత్యేక గుర్తింపు

### మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

### – మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెం ద్రు రమ

మంథని – ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని మహిళాభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ దోహద పడుతుందని మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఇంటింటికి కాంగ్రెస్ మ్యానిఫెస్టో కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పారీ ్ట అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను వందరోజుల్లో అమలుచేస్తుందని రాష ్ట్రంలోని మహిళలందరు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నారని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిపెస్టోలో మహిళలకు పెద్దపీట వేశారని మహిలక్ష్మి పథకం ద్వార రూ.2,500. గ్యాస్‌సిలెండర్ రూ. 500. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత రవాణా లాంటి అనే పథకాలు మహిళల కోసం ఏర్పాటు చేశారన్నారు. మ్యానిఫెసో ్ట కమిటీ చైర్మన్ గా మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఉండటం మంథని ప్రజల అదృష్టమని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీదర్‌బాబును అధిక మోజార్టీతో గెలిపించే విధంగా మంథని మున్సిపల్ పరిధిలోని మహిళలు ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఎల్లంకి రాధిక, లైశెట్టి రజిత, మాజీ ఎంపిటిసి నామని సుగుణ, ముస్కుల కరుణశ్రీ సురేందర్‌రెడ్డి, హుస్సేనిబీ, కూర విజయ కోటేష్, మిరియాల విజయ, మాదేసి పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రిషియన్, ప్లంబర్‌లకు ఎలక్ట్రికల్ టూల్ కిట్ బ్యాగుల అందజేత

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :

పట్టణంలోని ఎస్ఎస్ఎస్ ఎలక్ట్రికల్ సానిటరి ఆధ్వర్యంలో యాజమాని, ప్లంబర్ సంఘం అధ్యక్షుడు అబ్దుల్ జావిద్ ఎలక్ట్రిషియన్, ప్లంబర్‌లకు శనివారం ఎలక్ట్రికల్ టూల్ కిట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ మేరకు జావిద్ మాట్లాడుతూ గత 10సం.ల నుండి ఎలక్ట్రిషియన్, ప్లంబర్‌లకు ఎలక్ట్రికల్ టూల్ కిట్ బ్యాగులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషియన్ సంఘం అధ్యక్షుడు మీర్జా అజిజుల్లా బేక్, ఉపాధ్యక్షుడు సంగర్తి రవి, సభ్యులు జావిద్, మజిద్, నరేష్, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ
- అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని 28,36,41 వార్డుల్లో కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల కరప త్రాలను పంపిణీ చేస్తూ కాంగ్రెస్‌కే ఓటు వేయాలని అభ్యర్థిం చారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అండగా నిలు వాలని కోరారు.కాంగ్రెస్ గ్యారం టీ పథకాలు మహాలక్ష్మి వయ స్సులో నిమిత్తం లేకుండా వివాహమైన ప్రతి ఆడబిడ్డకు ప్రతినెల 2500 ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం రూ.500కే గ్యాస్ సిలిండర్,రైతు భరోసా రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు ప్రతి ఏటా పెట్టుబడి సాయం కింద రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏటా రూ.15,000 వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12000 వరిధాన్యం మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్.గృహలక్ష్మి ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు ఇల్లులేని నిరుపేదలకు అర్హత ప్రాతిపదికన ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం.యువ వికాసం విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు.చేయూత వృద్ధులు మహిళలు, వితంతులు,ఒంటరి మహిళలకు పెన్షన్ రూ.4000,రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా రూ.10 లక్షలు,సౌకర్యం కల్పిస్తామని భరోసాని చ్చారు.కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలకు అదనంగా నవ వధువుకు తులం బంగారం కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం,బండ శంకర్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్‌రెడ్డి, బడుగు పద్మ రాజేందర్,కల్లెపల్లి దుర్గయ్య,నక్క జీవన్,గాజుల రాజేందర్,రమేష్‌రావు, హరికృష్ణ, వసంతరావు,మన్సూర్,నేహాల్,చాంద్‌పాషా బొల్లి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగిపై బిఆర్ఎస్ నేత దౌర్జన్యం

- అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న టౌన్ ప్లానింగ్ ఉద్యోగిపై బిఆర్ఎస్ నాయకుల దాడి
- జగిత్యాల టౌన్ పోలీసులకు నాయకుడిపై పిర్యాదు
- జగిత్యాలలో చర్చనీయాంశమైన ఘటన
- ఎన్నికల కోడ్ సమయంలో ఇటువంటి సంఘటనలను సీరియస్‌గా తీసుకోనున్న అధికారులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుడు చేపడుతున్న అక్రమ నిర్మాణం పనులను అడ్డుకోవడానికి వెళ్లిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై తిడుతూ,చేయిచేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకోగా,ఈ విషయం మున్సిపల్ సిబ్బందికి ఆగ్రహాన్ని తెప్పించింది.మున్సిపల్ సిబ్బంది తోటి ఉద్యోగి జరిగిన ఘటనను సీరియస్‌గా తీసుకొని మూకుమ్మడిగా వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసి ఐక్యతను చాటుకున్నారు.జరిగిన ఘటనపై జగిత్యాల మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగి అశోక్ సదరు గొల్లపల్లి బిఆర్ఎస్ నాయకుడిపై జగిత్యాల పట్టణ పోలీసులకు పిర్యాదు చేశారు. బాధితుడి వివరాల ప్రకారం...జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో నివాసం ఉంటున్న బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపైకి వచ్చి డ్రైనేజీ మీదగోడ నిర్మాణం చేస్తు న్నారని మున్సిపల్ కార్యాలయానికి ఫిర్యాదు రాగా టౌన్ ప్లానింగ్‌లో పనిచేస్తున్న అశోక్ శుక్రవారం అక్కడికి విచారణ కోసం వెళ్లగా నా దగ్గరకే వస్తావా అంటూ అశోక్‌ను తిడుతూ,దౌర్జన్య చేశాడని చేసేదిమిలేక తిరిగి వచ్చినట్లు తెలిసింది.ఈ విషయాన్ని ఉద్యోగి అశోక్ కమిషనర్, టిపిఎస్,తోటి సిబ్బందికి తెలియజేశారు.జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బిఆర్ఎస్ నాయకుడిపై అశోక్,సిబ్బందితో కలిసి పిర్యాదు చేశారు.శనివారం కమీషనర్ స్వయంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి బాధితుడిని వెంట బెట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా ఈ విషయం దావానలంలా వ్యాపించడంతో బిఆర్ఎస్ నాయకుడి ఘటన జగిత్యాల పట్టణంలో చర్చనీయాం శమైంది.ఉద్యోగిపై దౌర్జన్యం చేసిన బిఆర్ఎస్ నేత గతంలో బెదిరింపులకు పాల్పడ్డారని పలువురు పేర్కొంటున్నారు.మున్సిపల్ ఉద్యోగిపై దౌర్జన్య చేసిన బిఆర్ఎస్ నేతలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బంది జగిత్యాల పట్టణ పోలీసులకు కోరారు.శనివారం జగిత్యాల మున్సిపల్ కమిషనర్,టిపిఎస్,మున్సిపల్ సిబ్బందితో కలిసి పిర్యాదుదారుడు అశోక్ టౌన్ సిఐని కలిసి జరిగిన సంఘటనను వివరించగా విచారించి చర్యలు తీసుకుంటానని చెప్పినట్లు మున్సిపల్ సిబ్బంది పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలులో ఉన్న సమయంలో మున్సిపల్ ఉద్యోగి అని చూడకుండా దౌర్జన్యం చేసిన నాయకుడిపై బాధితుడు ఫిర్యాదు మేరకు విచారించి వాస్తవమని తేలితే పోలీసులు చర్యలు తీసుకోక తప్పదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## కుల సంఘాల అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ కృషి

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్


జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





పెరుక కుల అభివృద్ధి మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అభిరుద్ధి చేస్తానని పురగిరి క్షత్రియులు (పెరుక)కు జగిత్యాల ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.జగిత్యాల నియోజకవర్గంలో పెరుక ఆత్మీయ సమ్మేళనాన్ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ శనివారం జిల్లా కేంద్రంలోని బూసి లక్ష్మి నారాయణ గార్డెన్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ మంత్రి రాజేశంగౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన అన్ని జిల్లాల కంటే జగిత్యాల జిల్లా అభివృద్ధిలో ముందం జలో ఉందన్నారు.ఇదే విషయాన్ని మంత్రి కెటిఆర్ సైతం ట్విట్టర్‌లో పెట్టార న్నారు.జగిత్యాల అభివృద్ధికి తన సహాయ శక్తుల కృషి చేశానని,తొమ్మిదేండ్లలో జగిత్యాలకు తొమ్మిది గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశానన్నారు. జిల్లా కేంద్రంలో పెరుకలకు సంఘ భవనానికి స్థలాన్ని తప్పకుండా కేటాయిస్తా మన్నారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ పెరుకలు త్యాగానికి ప్రతి రూపకమ న్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ డా.చంద్రశే ఖర్‌గౌడ్,జిల్లా పెరుక సంఘం అధ్యక్షులు బాల ముకుందం,ప్యాక్స్ ఛైర్మ న్లు మహిపాల్ రెడ్డి, సందీప్‌రావు, రైతు బంధు సమితి మం డల కన్వీనర్ నక్కల రవీం ధర్ రెడ్డి, ప్యాక్స్ వైస్ ఛైర్మన్ కమలా కర్,పెరిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమౌళి, ఉపాధ్యక్షులు కట్ట రాజేం ధర్, సర్పంచులు బొడ్డ దామోదర్,అంకతి మల్లయ్య, నల్లపు తిరుమల్,ఉపసర్పంచులు బొడ్డు బుచ్చన్న, రమేష్,జిల్లా యూత్ అధ్యక్షులు మంచాల అంజి,గౌరవ అధ్యక్షులు మీన వేణుగోపాల్,యూత్ ప్రధాన కార్యదర్శి మహేష్, మండల పెరిక యూత్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, స్టేట్ బోర్డు మెంబర్ మహేష్,జిల్లా కార్య వర్గసభ్యులు ధర్మరాజు,బొడ్డు గంగాధర్, నాయకులు,పెరిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించిన భారత్ సురక్ష సమితి నాయకులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సంస్కృత భాషలో ఆదికవి,శ్రీరాముని చరితను రసరమ్యంగా లిఖించి రామాయణాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.వాల్మీకి జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు.మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు.మహర్షి జయంతిని పురస్కరించుకొని వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం,గంగ్ర ప్రవీణ్‌రావు,బొండుకురి శ్రీనివాస్‌రావు,బండి సత్యనారాయణ, జనార్ధన్‌రెడ్డి,వనమాల సత్యనారాయణ,బండారి మల్లిఖార్జున్,సిరిపురం గంగారాం,గాధను భూమన్న,శీల గంగారాం,కొత్తకొండ బాలన్న,మహేష్, సంపత్‌రావు,,లక్ష్మారెడ్డి,ఎడమల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు..

## జగిత్యాల జిల్లా సబ్ జూనియర్ బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఈనెల 30 తేది సాయంత్రం 6 గంటలకు స్థానిక వివేకానంద మినీ స్టేడియంలో జగిత్యాల జిల్లా సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని జగిత్యాల జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల గంగాధర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు.ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు 01.01.2011 బర్త్ సర్టిఫికేట్,ఆధార్‌కార్డు తీసుకొని రాగలరు.ఇందులో ఎంపికైన వారు 4,5వ తేదిలలో హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలియజేశారు.ఒకటన తేది మహిళ,పురుషుల రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు సికింద్రాబాద్ వైఎంసిఎలో నిర్వహించబడునని ఆధార్‌కార్డు తీసుకొని వెళ్లగలరు.

## మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి,పి.శ్రీధర్,ఆదేశాల మేరకు జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రాయికల్ మండలం, మూటపల్లి,కొత్తపేట గ్రామాల్లోని అక్రమ మద్యం దుకాణాలపై ఎక్సైజ్ సిఐఎస్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి (02) వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.ఇట్టి వ్యక్తుల వద్ద నుండి (29.9) లీటర్ల బీర్లు,(5.58) లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకొన్నారు.ఇట్టి మద్యం విలువ రూ.13,614/-.ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐలు మేఘమాల, సరిత,రవి,సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన రిఫ్రెషర్ శిక్షణా శిబిరం




గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని సిఇఆర్ క్లబ్‌లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి జిల్లా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రిఫ్రెషర్ శిక్షణా శిబిరం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆర్జీ 1 పర్సనల్ ఎజిఎం లక్ష్మీనారాయణ హాజరై, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లు, శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. సింగరేణి వ్యాప్తంగా వచ్చిన భారత సౌట్స్ అండ్ గైడ్స్‌కు 3 రోజుల పాటు రిఫ్రెషర్ శిక్షణ శిబిరం ద్వారా ప్రత్యేక తరగతులను నిర్వహింస్తూ సింగరేణి, అనుబంధ పాఠశాలలో ఆసక్తి కనబరిచిన విద్యార్థులకు భారత సౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా క్రమశిక్షణ, దేశం పట్ల అంకిత భావం, నిస్వార్థ సేవ వివిధ అంశాలలో శిక్షణ ఇచ్చే వారికి ప్రత్యేక రిప్రెషర్ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అందరికీ టీ షర్ట్స్ అందజ.ఏశారు. కార్యక్రమంలో సీనియర్ పీవో బంగారు సారంగపాణి, సాయి నిరంజన్, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమీషనర్ కె.భాస్కర్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ వి.వెంకటేష్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ దేవేదంర్, బుచ్చయ్య, రాంచందర్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్ తదితరులున్నారు.

## గడప గడపకు మాజీ ఎమ్మెల్యే సోమారపు ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త.

మల్కాపురం, శాలపల్లి, జంగాపల్లిలలో మాజీ ఎమ్మెల్యే, రామగుండం ఇండిపెండెంట్ అభ్యర్థి సోమారపు సత్యనారాయణ గడప గడపకు శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, అలాగే 24గంటల మంచినీటి సౌకర్యం, మెరుగైన పారిశుద్ధ్యం కల్పిస్తానని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలని కోరారు. ఇక్కడ రౌడీయిజం, భూ కబ్జాలు, అవినీతిని అంతమొందించాలంటే తిరిగి తనను మళ్లీ ఈ ప్రాంత ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదు సంవత్సరాలు సుపరిపాలన అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, రాజమణి, కుసుమ, సత్యప్రకాష్, పుష్ప, కిషన్ రావు, మామిడాల చంద్రయ్య, భరత్, వడ్లూరి రవి, మంచుకట్ల బిక్షపతి, పిడుగు కృష్ణ, సుభాష్, డేవిడ్, చంద్ర శేఖర్, కిషోర్, సురేందర్, అధిక సంఖ్యలో యువకులు, మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడి జన్మదిన వేడుకలు



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పుట్టినరోజు వేడుకలను శనివారం పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు నివాసంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖుతుబోద్దీన్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు ఖుతుబోద్దీన్‌ను కాం గ్రెస్ శ్రేణులు పూలమాలలతో, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఖుతుబోద్దీన్ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎఆర్ అక్బర్, కూన రాకేష్, ఎండి రాజీ, కల్లెడ గంగాధర్, గంగిని శ్రీనివాస్, బైండ్ల శ్రీకాంత్, నీరటి రాజు, ముద్దం ప్రశాంత్, అన్వర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని వివిరావుపేటలో జరిగిన మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు హాజరై శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు జువ్వాడి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి, నాయకులు రాజోజు సదానందాచారి, మాజీ సర్పంచ్ జలపతి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పోతు శేఖర్, రాకేష్, రాజరెడ్డి, శ్రీనివాస్, మహేష్, చంద్రశేకర్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి పోటీలలో మెట్‌పల్లి కరాటే విద్యార్థులు



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక టోర్నమెంట్‌లో మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఏడుగురు కరాటే విద్యార్థులు పాల్గొనగా అందులో బాలురు అండర్ 14 వెయిట్ 50 విభాగంలో బి.జశ్వంత్ ప్రథమ స్థానంలో గెలుపొంది ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపికయ్యాడు. ఇట్టి టోర్నమెంట్‌లో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులు నేడు జరిగే ఉమ్మడి జిల్లా పోటీలలో పాల్గొననున్నట్లు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి లక్ష్మీరాంనాయక్ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, సభ్యులు లింగయ్య, కాంతరావు, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీన్‌కుమార్, మండల ప్రధాన కరాటే శిక్షకుడు వంశీ నాయుడు, కరాటే కోచ్‌లు నవీన్, విద్యార్థులు, తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని బంటుపేటలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈమేరకు సంఘ అధ్యక్షుడు జింక మొండయ్య మాట్లాడుతూ వాల్మీకి, బోయలను ప్రభుత్వం ఎస్టి జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మేకల అనిల్, కిషన్, శ్రీనివాస్, అంజి, చందు, పవన్, అజయ్, స్వప్న, మాధవి, రాజు, పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## డిసిఎల్‌ఓ ను కలిసిన నాయకులు



ఎలిగేడు, ప్రభాతవార్త :

ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిఎల్‌వో గా బాధ్యతలు స్వీకరించిన శ్యామ్ డివిల్‌ను శనివారం దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బొంకూరి రాములు తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వీరి వెంట అల్వాల ప్రశాంత్, ఎల్లన్న, అల్వాల శంకర్‌లు ఉన్నారు.

## ఎన్నికల్లో నిర్భయంగా ఓటును సద్వినియోగం చేసుకోవాలి



ఎలిగేడు, ప్రభాతవార్త :

ఎన్నికల్లో ఎవరికి భయపడకుండా ఓటును ప్రజాస్వామ్య యుతంగా ఓటు హక్కును వినియోగంచుకోవాలని శనివారం ఎలిగేడు, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సాంస్కృతిక సారథి తెలంగాణ కళాబృందం కళాప్రదర్శన నిర్వహించారు. భారత ఎన్నికల కమిషనర్ అన్ని చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలజ కళాకారులు కొండ్ర వెంకన్నగౌడ్, మల్లేష్, వేల్పుల సుధీర్, కుమార్, స్నేహలత, రేణుక, తనిత, రాజన్న, శ్రీనివాస్, శ్రావణులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ రూట్లో నైట్ ఆల్ బస్సును పునరుద్ధరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

గత కొన్ని రోజుల నుంచి పెద్దపల్లి జిల్లా కేంద్రం నుంచి హనుమంతుని పేట, రాంపల్లి, మారేడుకొండ, వెన్నంపల్లి, మంగపేట, కునారం, మీదుగా నైట్ ఆల్ బస్సును రద్దు చేశారని, దీన్ని మళ్లీ పునరుద్ధరించాలని గోదావరిఖని డిపో మెనేజర్‌కు పిడిఎస్‌యు జిల్లా సెక్రటరీ ఈర్ల రామచందర్ సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రూట్‌లో వివిధ గ్రామాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చి పని చేసుకునే వారు ఎక్కువగా ఉన్నందున తిరుగు ప్రయాణంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో నిరాశ చెందడం జరుగుతోందని, దీనికి తోడుగా ప్రైవేట్ వాహనాలు వారి వద్ద నుంచి ఆర్థికంగా దోపిడీ చేయడం జరుగుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని నైట్ ఆల్ బస్సును నడిపించాలని, వారికి ఈ వినతి ద్వారా కోరారు.



# బిఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రశాంతంగా ఉంటుంది

సింగరేణి భవిష్యత్ కెసిఆర్ చూసుకుంటారు.. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే సింగరేణి కార్మికులు ప్రశాంతంగా ఉండవచ్చునని రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ 1 పరిధి జిడికె 11వ గనిపై శనివారం జరిగిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్వాతంత్రానంతరం దాదాపు 55 సంవత్సరాల పాటు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బోఫోర్స్ కుంభకోణాలు, అవినీతి అక్రమాలు, గుండాగిరి, ం ా డ ీ ం ఌ జ ఎ ే ం రాజ్యమేలాయని అన్నారు. గోదావరిఖనిలో జాఫర్ జమానాను ప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్‌ని గెలిపిస్తే జాఫర్ జమానా మళ్లీ పునరావృతమవుతుందని అన్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజలు రౌడీయిజానికి, గుండాగిరికి వత్తాసు పలకరని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఈనగాచి నక్కల పాలైనట్లు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు, ఉద్యమకారులపై రాళ్లతో దాడి చేసిన వారు, నేడు సాధించుకున్న తెలంగాణలో అధికారం పొందడం కోస తెలంగాణ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి కెసిఆర్‌పై, తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ, అవహేళన చేస్తూ ఎన్నికల్లో పబ్బం గడుపుకోవడానికి ముందుకొస్తున్నారని, అటువంటి మేక వన్నె పులుల పట్ల జాగ్రుతం కావాల్సిన అవసరముందని అన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు కార్మికుల ఉద్యోగాలను ఊడగొట్టి, కార్మిక హక్కులను కాలరాసి రోడ్డు మీద పడవేస్తే, వైఎస్.రాజశేకర్ రెడ్డి గోల్డెన్ షేక్ హ్యాండ్ పేరిట కార్మికులకు తీరని అన్యాయంచేశారని అన్నారు. వారు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో పునరుద్ధరించి, చిద్రమైన కుటుంబాలను చితికిపోయిన జీవితాలను కాపాడిన మహా నాయకుడు కెసిఆర్ అని అన్నారు. హైదరాబాద్ రాజకీయాన్ని ఇక్కడ రుద్దాని వచ్చే టూరిస్టుల మోసపు మాటలు నమ్మి విలువైన ఓటును వృథా చేయవద్దని కోరారు. కరోనా కాలంలో మీతో ఉన్నదెవరు, సేవ చేసందెవరో మరోసారి స్ఫురణకు తెచ్చుకోవాలని అన్నారు. తన జీవితం ప్రజలకే అంకితమని, నియోజక వర్గంలో మరిన్ని సౌకర్యాల కల్పన కోసం కారు గుర్తుపై ఓటు వేసి, తనను ఆశీర్వదించి, మరోమారు ఎమ్మెల్యేగా గెలిపించి, సేవ చేసే అదృష్టాన్ని కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, టిబిజికెఎస్, బిఆర్ఎస్ నాయకులు నాయిని శంకర్, గంధ్ర దామోదర్ రావు, మాదాసు రామ్మూర్తి, జాహిద్ పాషా, వడ్డెపల్లి శంకర్, కనకం శ్యాంసన్, మూల విజయారెడ్డి, శశి, పుట్ట రమేష్ తదితరులున్నారు.




# బాలికలు ఆపదలో ధైర్యంగా ఉండాలి..

షీటీం ఎస్సై ప్రమీల



కోనరావుపేట,ప్రభాతవార్త

బాలికలు ఆపద సమయంలో ధైర్యంగా ఉండి, ఎదుర్కోవాలని షీ టీం ఎస్సై ప్రమీల సూచించారు.శనివారం కోనరావుపేట మండల కేంద్రంలోని కస్తూరి బా బాలికల విద్యాలయం, మర్తన్‌పేటలోని మార్గదర్శి ప్రైవేట్ పాఠశాలలోని బాలికలకు అవగహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల పట్ల జరుగుతున్న దాడులను తిప్పికొట్టేలా అవగహన పెంచుపోవాలన్నారు. మహిళలకు, బాలికలకు ప్రమాదం సంభించినప్పుడు ధైర్యంగా ఎదుర్కోలన్నారు. ఏమైనా ఆపదలో చిక్కుకున్నప్పటికి, దుండగులతో ప్రమాదం వచ్చినప్పుడు వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. మహిళల పట్ల జరుగుతున్న దాడులను పోలీస్‌లకు సమాచారం అందిస్తేనే, రక్షణ కల్పించే ఆవకాశం ఉంటుందన్నారు. ఏదైనా సమస్య లుంటే షీ టీంకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆమె వెంట షీ టీం సిబ్బంది ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు



కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం మర్తన్‌పేట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం బీజేపీ గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు జవ్వాజి శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో 20 మంది వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా పని చేస్తామన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలి..

మల్కపేట గ్రామంలో ఇంటింటా ప్రచారం

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా

కోనరావుపేట,ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా కోరారు.శనివారం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ వస్తే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని చెప్పి, కేవలం సీఎం కేసీఆర్ కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందారని అన్నారు. ఆది శ్రీనివాస్ గెలిచిన,ఓడిన ప్రజల మధ్యనే ఉంటూ, కష్టా సుఖాల్లో పాలుపంచుకుంటున్నాడని అన్నారు. ఒక్కసారి ఆవకాశం ఇస్తే,ప్రజలకు కష్టాలను దగ్గరకు రాకుండా చూస్తాడని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆది శ్రీనివాస్‌కు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు వెంగళ వెంకన్న, తాళ్లపల్లి ప్రభాకర్,సత్యం, వేణు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బిజేపి పార్టీ కృషి

రాష్ట్ర ఓబీసి కార్యాలయ కార్యదర్శి గౌడ వాసు



సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:

బడుగు బలహిన వర్గాలను రాజకీయంగా అభివృద్ధికి బిజెపి పార్టీ కృషి చేస్తుందని అని రాష్ట్ర ఓబీసి కార్యాలయ కార్యదర్శి గౌడ వాసు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వాసు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా బిసిలకు అవకాశం కల్పిస్తున్నందుకు బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డ,అమిత్‌షా, మోడి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఇప్పటి వరకు బిసిలకు, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. కేసిఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానాని ఇప్పటి వరకు చేయలేదని విమర్శించారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం బిజెపి పార్టీతో మాత్రం సాధ్యం అవుతుందని అన్నారు. సిరిసిల్ల టికెట్ బిసిలకు కేటాయించాలని అధిష్టనానికి తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన్య కార్యదర్శి గుండెల్లి వేణు,పర్శరాములు, తడుక విజయ్, శ్రీగాథ మైసయ్య, స్వామి, మురళి గౌడ్, చరణ్, తిరుపతి, మురళి, ప్రకాష్, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంభ భవాని మండపలలో అన్నదానం



సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:

సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్, శాంతినగర్, వెంకంపేట, నేహ్రునగర్ అంభ భవాని మండపలలో శనివారం పౌర్ణమి సందర్భంగా అమ్మవారి మేలుకోలుపు నిర్వహించారు.అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.దేవి నవరాత్రి ఉత్సవాల ఘనంగా నిర్వహించి పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండపల వద్ద నిర్వహకులు అన్నదానం చేయారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జింద కళ, చక్రపాణి, గుండ్లపెల్లి పూర్ణచందర్,నీరజ, దిడ్డి మాదవి రాజు అడ్డగట్ల మాదవి మురళి భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే తినే కంచంలో మన్ను పోసుకున్నట్టే

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్‌ను నమ్మితే తినే కంచంలో మన్ను పోసుకున్నట్టేనని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధి 48వ డివిజన్‌లో శనివారం నిర్వహించిన ప్రజా అంకిత యాత్రలో డివిజన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా వృద్ధుల కోసం ఆసరా పెన్షన్లు, పేదింటి ఆడపడుచుల పెళ్ళిళ్ల కోసం కల్యాణ లక్ష్మి, షాదిముబారక్, మహిళల కోసం ఆరోగ్య మహిళా, గృమలక్ష్మి, రైతుల కోసం రైతు బంధు, రైతు బీమా, దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు వంటి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి, సమర్థవంతంగా అమలు చేస్తున్న కెసిఆర్ ఆసరా పెన్షన్ 5వేలకు పెంపు, రైతు బంధు 16వేలకు పెంపు, పేద కుటుంబాల మహిళలకు 3వేల రూపాయల జీవన భృతిగా సౌభాగ్యలక్ష్మి, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి 5లక్షల బీమా సౌకర్యం కల్పించే కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి దీమా, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డు ద్వారా అన్నపూర్ణ పథకంతో అందరికీ సన్న బియయ్యం పంపిణీ చేసే మరిన్ని పథకాలను మేనిఫెఓస్టోలో పెట్టడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే ఇప్పుడు అమలులో ఉన్న పథకాల కొనసాగింపుతోపాటు మెనిఫోస్టోలో ప్రకటించిన పథకాన్ని అమలవుతాయని అన్నారు. కాదని మరో పార్టీ గనుల అధికారంలోకి వస్తే ప్రస్తుతం అమలవుతున్న పథకాన్ని రద్దు చేస్తారని అన్నారు. దొంగ మాటలు, ముసలి కన్నీళ్లు కారుస్తూ ప్రజల ముందుకు వచ్చే వారిని నమ్మవద్దని, నమ్మితే మోసపోతారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో నెంబర్ వన్‌గా నిలుస్తున్న సిఎం కెసిఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని, రామగుండంలో తనను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, తానిపర్తి గోపాల రావు, సింహాచలం రత్నాకర్, జక్కుల తిరుపతి, బెందే నాగభూషణం గౌడ్, మొహిద్ సన్నీ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, హమీద్, ఎంచర్ల మహేష్, అబ్బాస్, రవి, మాణిక్య, సురేష్, హబీబ్, సంపత్, రామ్మూర్తి, శ్రీనివాస్, తాజ్, సంపత్ రెడ్డి, బాపు, కిషన్ రెడ్డి, ముత్యం తదితరులున్నారు.



# ఒక్కసారి ఆశీర్వదించండి

**- వయస్సులో చిన్నవాడినే.. ప్రజలకు పెద్ద పెద్ద పనులు చేసిపెడతా..**

**కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ - ఉదయాన్నే వాకర్స్‌తో ములాకత్**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కొద్ది రోజుల్లో జరగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా (సింగపూర్ రాజేశ్వర్‌రావు మనవడిగా) ఒక్కసారి నన్ను ఆశీర్వదించండి.. వయస్సులో చిన్నవాడినే.. హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం, ఈ ప్రాంత ప్రజల కోసం ప్రభుత్వ పరంగా పెద్ద పెద్ద పనులు చేసిపెడతా.. మీ అందరి మన్ననలు పొందుతా అంటూ శనివారం ఉదయం హుజురాబాద్ ప్రభుత్వ కళాశాల మైదానం, ప్రభుత్వ హైస్కూల్, ప్రధాన హోటళ్ల కూడళ్ల వద్ద వొడితల ప్రణవ్‌బాబు తన అనుచర వర్గంతో వాకర్స్‌కు అభివాదం చేస్తూ చేతిలో చేయి కలుపుతూ పేరు పేరున మందలించారు. హైస్కూల్ మైదానంలో పెద్ద సంఖ్యలో వచ్చిన వాకర్స్‌ను కలిసి ప్రణవ్‌బాబు సంతోషాన్ని వ్యక్తం చేసారు. అందరం ఆరోగ్యంగా ఉంటేనే.. మంచి ఆలోచనలతో మంచి పనులు చేస్తూ ఉంటాం.. అలా ఉండాలంటే. ఉదయం పూట శారీరక శ్రమ, మానసిక ఉల్లాసం ప్రతి ఒక్కరికి అవసరమని హుజురాబాద్‌లో ఇక్కడి అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ముందు వరుసలో ఉన్నారన్నారు. వాకర్స్‌తో ప్రణవ్ బాబు మాట్లాడుతూ మీ కళ్ల ముందు చిన్నవాడిని, ప్రజా సేవచేయలనే సంకల్ప బలంతో మీ ముందుకు వచ్చాను. ఒక్కసారి పూర్వ కాంగ్రెస్ పార్టీ వైభవాన్ని చాటి చెప్పండి. మీ బిడ్డగా మీరు ఫోన్ కాల్ చేస్తే.. మీ గడపలో దర్శనం ఇస్తాను అంటూ వాకర్స్‌ను ఎంతగానో ఆకట్టుకున్నారు. రేపు రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈ మార్పును ఎవరు అడ్డుకోలేరని, హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే.. రేపు రాబోయే తరాలకు మంచి భవిష్యత్తుకు పునాదులు వేస్తామని, మీరందరు మీ బిడ్డగా నన్ను ఆదరించండి.. నను ్న ఆశీర్వదించండి అంటూ పురుషులకు, మహిళలకు చేతులెత్తి నమస్కరించారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి రమేష్, సందీప్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** పోలీస్ అమరవీరుల సంస్మరణ (అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు)లో భాగంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు సమక్షంలో పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఇందులో భాగంగా కానిస్టేబుల్ అధికారి నుండి ఎస్ఐ స్థాయి అధికారి వరకు పోలీసులకు పని జీవిత సమతుల్యత అనే అంశంపై ఎస్ఐ పై స్థాయి ర్యాంకు పోలీస్ అధికారులకు సమాజంలో లింగ సమానత్వంపై కాపాడడంలో పోలీస్ పాత్ర అనే అంశంపై జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలను నిర్వహించారు.వ్యాస రచన పోటీలలో నిర్వహించారు.వ్యాస రచన పోటీలలో పాల్గొని మొదటి మూడు స్థానాల్లో వచ్చిన వారికి జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31 రోజున బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది.అదేవిధంగా ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు.

# ఓటమి భయంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

**- మంథనిలో బిజెపి గెలిచి చరిత్ర సృష్టిస్తుంది**

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తుందనే భయంతో అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల నాయకులు తనపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని రానున్న ఎన్నికల్లో మంథని నుండి బిజెపి అభ్యర్థి గెలిచి చరిత్ర సృష్టిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శనివారం మంథని పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన శక్తి కేంద్రం ఇంఛార్జీల సమావేశంకు మైసూర్ ఎమ్మెల్సీ శశీల్‌జీ నామోషి తోపాటు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు ప్రత్యామ్నాయంగా బిజెపి నిలిచిందన్నారు. మంథనిలో బిజెపి గెలుపు ఖాయమైందన్నారు. బంగారు తెలంగాణ బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. ఇతర పార్టీల వారు చేస్తున్న అసత్య ప్రచారాలను కార్యకర్తలు నమ్మవద్దని బిజెపి కార్యకర్తల మనోధైర్యాని దెబ్బతీయటానికే ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా తాను బరిలో ఉంటున్నాని కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో గ్రామగ్రామాన ప్రచారం చేపట్టాలన్నారు. నెల రోజులు కష్టపడిపనిచేస్తే భవిష్యత్తు తరాలకు మంచి జీవితాలను అందిస్తామన్నారు. ఓటమి భయంతోనే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వారు తనకు టికెట్ రాదని ప్రచారం చేస్తున్నారని వారి మాటలను నమ్మవద్దన్నారు. మంథనిలో బిజెపి పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని వీటిని పట్టించుకోవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శిలారపు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధికి బాటలు వేసింది కాంగ్రెస్

**- బ్రతికి ఉన్నంత కాలం నా జీవితం ప్రజాసేవకే అంకితం**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**




**సారంగాపూర్,ప్రభాతవార్త :** జగిత్యాలను అభివృద్ధికి బాటలు వేసింది కాంగ్రెస్ హాయంలోనేనని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి.నాయకులు,కార్యకర్తలు 200 మంది జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ హాయంలోనే ఉచిత విద్యుత్ అందించామని,వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడే మొదటి సంతకం ఉచిత విద్యుత్ పైన పెట్టారని అన్నారు.పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు పరిశ్రమలకు కోత విధించి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేశామని అన్నారు.బిఆర్ఎస్ పాలనలో క్వింటాళ్లకు 5 కిలోల చొప్పున కోత విధించి రైతులను ఎకరానికి రూ.2000 దోపిడి చేశారని అన్నారు.పిఎఫ్ ఉన్న బిడి కార్మికులందరికీ రూ.4000 పెన్షన్ అందిస్తామని అన్నారు.కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తామని అన్నారు.ప్రతి ఆడబిడ్డకు రూ.2500 అందిస్తామని తెలిపారు.ఓటు వేయబోయే ముందు ప్రజలు ఆలోచించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండ్రా రామచంద్రరెడ్డి,ఆకుల రాజిరెడ్డి,బొద్దుపల్లి రాజన్న,ఎండి ఇబ్రహీం,మానాల వెంకటరమణ,కొక్కు గంగన్న,రవి,మాలేపు విమల,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలో ॥ అసెంబ్లీ సీట్లు గెలుస్తాం

**- టిబిజికెఎస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం**

**- కోల్‌బెల్ట్ అసెంబ్లీ స్థానాలను కెసిఆర్‌కు కార్మికుల గిఫ్ట్‌గా ఇద్దాం**

**- టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ వెల్లడి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా విస్తరించి ఉన్న ఆరు జిల్లాలలోని 11 అసెంబ్లీ నియోజక వర్గాలలో అన్ని స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పని చేసి అందరినీ గెలిపించాలని ఏకగ్రీవంగా ఒక తీర్మాణం చేశారు. గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ హాల్‌లో టిబిజికెఎస్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలను చర్చించి కీలకమైన నిర్ణయాలను తీసుకున్నారు. సమావేశం అనంతరం టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నవంబర్ 30వ తేదీన జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో సింగరేణి కార్మిక వర్గం అంతా కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులు గెలిచే విధంగా గెలుపే లక్ష్యంగా పని చేయాలని, ఇందులో ప్రతీ టిబిజికెఎస్ సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర కమిటీ నాయకుల వరకు అందరూ సమష్టిగా పని చేయాలని వారు సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. సింగరేణి కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవ వల్ల అనేక సౌకర్యాలు, ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ కార్మిక పక్ష పాతిగా అనేక ప్రయోజనాలు అందులో ప్రధానంగా వారసత్వ ఉద్యోగాలు కల్పించి, వేలాది మంది కార్మికులకు జీవన భృతి కల్పించారని, అలాగే లాభాల వాటా 32శాతం వరకు తీసుకు రావడమంటే అది కేవలం కెసిఆర్ లాంటి దమ్మున్న నాయకులకే సాధ్యమయిందని వారన్నారు. సంవత్సరంలో ఎనిమిది నుంచి పన్నెండు పేయిడ్ హాలీడేలను పెంచడం కూడా సామాన్యమైన విషయం కాదని, ఇవి కార్మికులకు జీవితాంతం ప్రయోజనం ఇచ్చే పథకాలని వారు అన్నారు. ఇలా అనేక సౌకర్యాలు వర్తింపజేసిన సిఎంకెసిఆర్ కోసం మనం, మన కార్మికులంద అందరం కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించి, మన 11 అసెంబ్లీ స్థానాలను మన టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత ద్వారా కెసిఆర్‌కు గిఫ్ట్‌గా ఇద్దామని వారు అభిప్రాయపడ్డారు. ఈ సారి కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసి రాష్ట్ర చరిత్రలో హ్యాట్రిక్ సిఎంగా రికార్డు నెలకొల్పాలని, ఇందుకు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అందరూ సహకరించాలని వారు అభిప్రాయపడ్డారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో టిబిజికెఎస్ నాయకులు నూనె కొమురయ్య, అన్నయ్య, బి.సంపత్ కుమార్, మంద మల్లారెడ్డి తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌లో కాంగ్రెస్ నుంచి చేరికలు

**ముత్తారం, ప్రభాతవార్త** ముత్తారం వైస్ ఎంపిపి సుధాటి రవీందర్ రావు ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు పెయ్యల నరేష్, అనుము నరేష్, మిడిదొడ్డి వెంకటేష్‌లు బిఆర్ఎస్‌లో శనివారం చేరారు. ఈ సందర్భంగా వారికి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముత్తారం ఉప సర్పంచ్ దేవనూరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పెయ్యాల అంజి, పెయ్యాల భాను చందర్, బీటీటి ప్రశాంత్, గుడికందుల రాకేష్, అనుము పవన్ తదితరులున్నారు. మంథనిలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపు నకు కార్యకర్తలు సైనికుల్లా పని చేసి, భారీ మెజారిటీ అందించాలని పిలుపునిచ్చారు.



# నామినేషన్‌కు అయ్యే ఖర్చును ధర్మపురి అరవింద్‌కు అందజేత



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** కోరుట్ల నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి, నిజామాబాదు పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ పై ఎన్ఆర్ఐ అభిమానం చాటుకున్నాడు. మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన నిమిషకవి నవీన్ ఉపాధి నిమిత్తం సౌది వెళ్ళాడు.ధర్మపురి అరవింద్ చిన్నారుల ప్రాణాలను కాపాడానికి చేస్తున్న సేవలకు ఆకర్షితుడై నవీన్ కోరుట్ల నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటి చేయడానికి అయ్యే నామినేషన్ ఖర్చును రూ.25వేలను నవీన్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అరవింద్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెటిపల్లి సుఖేందర్ గౌడ్,నిమిషకవి దివ్య,బిట్టు,గంగాధర్,బిజెపి సినియర్ నాయకులు గిన్నెల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# తీగల వంతెనపై ప్రతిపక్షాల రాద్ధాంతం అర్ధరహితం

**- చిన్న సమస్యను భూతద్దంతో పెట్టి చూస్తున్నారు**

**- ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మొద్దు - మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రతిపక్షాలకు కడుపు మంట కళ్ళు మండి విష ప్రచారం చేస్తున్నాయని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. శనివారం తీగల వంతెనను నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, చల్లా హరిశంకర్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ తలమానికమైన కేబుల్ బ్రిడ్జి నిర్మాణంపై తలెత్తిన చిన్న సమస్యలను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు, అయోమయానికి గురి చేస్తూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేవని, ప్రపంచంలోనే పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మించిన టాటా సంస్థ ఈ నిర్మాణం చేపట్టిందని, పూర్తి స్థాయిలో నాణ్యతతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.



# అల్ఫోర్స్ విద్యార్థిని యోగా పోటీలకు ఎంపిక

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని, అందులో పాల్గొనేలా ప్రోత్సాహకాలను అందించాలని తెలిపారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని, అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో కరీంనగర్ ఎస్‌జిఎఫ్ వారు నిర్వహించినటువంటి జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి జె.శ్రీజ అండర్ 17 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా త్వరలో మెదక్‌లో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. అర్హత సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేసి రాష్ట్ర స్థాయిలోను ఘన విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డికి టిక్కెట్ ఇవ్వాలని నాయకులు, కార్యకర్తలు పూజలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని కష్ట కాలంలో నడిపించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికే కరీంనగర్ అసెంబ్లీ టిక్కెట్ అధిష్టానం ఇవ్వాలని నాయకులు, కార్యకర్తలు మార్కెట్‌లోని వెంకటేశ్వర స్వామి గుడిలో సిఎస్ఐ చర్చిలో, ఖరీముల్లాషా దర్గాలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించిన నాయకులు చాలా మంది అధికారం కోల్పోగానే ఇతర పార్టీలకు వలస వెళ్ళగా కాంగ్రెస్ పార్టీ జెండా భుజాన వేసుకొని కార్యకర్తలకు అండగా ఉండి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డికి టిక్కెట్ ఇచ్చుటకు అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని, పార్టీలోకి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి మళ్ళీ ఆశపడుతున్న వారి కుట్రలు విఫలం కావాలని దేవుళ్ళను ప్రార్థించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్, ఎండి.తాజ్, కొరివి అరుణ్‌కుమార్, శ్రవణ్ నాయక్, సయ్యద్ అఖిల్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దండి రవీందర్, దన్న సింగ్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, ఊరడి లత, జ్యోతి రెడ్డి, ఎగ్గడి శారద, ముక్క భాస్కర్, కుర్ర పోచయ్య, నెల్లి నరేష్, కంకణాల అనిల్ కుమార్, షేక్ షెహెన్షా, మహమ్మద్ భారీ, కీర్తి కుమార్, తమ్మడి ఎజ్రా, అజ్మత్, జిలకర రమేష్, హనీఫ్, ముల్కల యోన, శ్రీకర్, ఇమామ్, ఇమ్రాన్, మామిడి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గడపగడపకు ప్రచారం

**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండల నాయకులతో కలిసి ప్రతి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ వెల్గటూర్ మండలంలో ఎంతమందికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టారో చెప్పాలని,దళితులకు మూడు ఎకరాల భూమి విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారని,మిల్లర్ల చేతిలో దోపిడి గురవుతున్న రైతులను పట్టించుకోలేని అసమర్థ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.కాంగ్రెస్‌పార్టీ ద్వారానే బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జితేందర్,వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి,గోపాల్‌రెడ్డి,కటారి చంద్రశేఖర్‌రావు,మండల యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రావణ్‌రెడ్డి,గ్రామ ఉపాధ్యాక్షుడు కోడి రాజు,జీరెడ్డి అర్జున్‌రెడ్డి,సతీష్‌రెడ్డి,తరాల రమేష్,జాడి ప్రవీణ్,తీగుళ్ల అచ్చిత్‌రెడ్డి,గెల్లు శ్రీనివాస్,పోలోజు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



## వీర సైనికుల్లా ప్రతి ఒక్కరూ పని చేయాలి

**- అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ నాయకులు**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణ బూత్,వార్డు స్థాయి కన్వీనర్,కో కన్వీనర్,ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మాజీ మంత్రి రాజేశంగౌడ్,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్ .వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కెసిఆర్‌కు జగిత్యాల సీటు బహుమతిగా అందజేయాలని,గెలుపుకోసం ప్రతి ఒక్కరూ సమన్వయం చేసుకుంటూ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టుసతీష్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## దక్షిణ భారత జోన్ స్కిల్ ట్యాంక్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన పారమిత విద్యార్థి



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శుభశ్రీ సాహు శాస్త్రీయ ఆవిష్కరణలో ఆమె చేసిన కృషికి ఓఎల్ఎల్ సీఎస్ఎన్ టీవీ 18 స్కిల్ యొక్క జోనల్ రౌండ్‌లో పాల్గొనడానికి ఎంపికైంది. స్కిల్ ట్యాంక్ సీజన్-1 జోనల్ రౌండ్‌కు దక్షిణ జోన్ నుండి 500 మందికిపైగా పాల్గొననుండగా అందులో శుభశ్రీ ఎంపికయ్యిందని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. జోనల్ రౌండ్ ఐడియా పిచ్ ప్రెజెంటేషన్ నవంబర్ 5, 6వ తేదీలలో కర్ణాటక రాష్ట్రంలోని జైన్ ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరగనుందని తెలిపారు. శుభశ్రీ కేవీఆర్ఎస్ఎస్ సొసైటీ నుండి స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డును, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి ఇన్‌స్పైర్ అవార్డును అందుకుందని, సీబీఎస్ఈ నేషనల్ ఎగ్జిబిషన్ 2023 విజేతగా కూడా నిలిచిందని, ఆమె ప్రాజెక్ట్ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక్ ప్రదర్శని(ఆర్‌బివిపి)కి నామినేట్ చేయబడిందని, నవంబర్ 2023 నెలలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్(ఎన్‌సీఈఆర్‌టీ) జనవరిలో అకడమిక్ కోసం ఇనిషియేటివ్ ఫర్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ సైన్స్(ఐఆర్ఐఎస్) నిర్వహించే ప్రీ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెయిర్ 2024లో పాల్గొనడానికి నేరుగా ప్రవేశం పొందిందని తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు సీఎస్ఎన్ టీవీ 18 స్కిల్ ట్యాంక్ జోనల్ రౌండ్‌కు ఎంపికైన శుభ శ్రీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, గైడ్ టీచర్ లలిత మోహన్ సాహులు పాల్గొన్నారు.

## వాల్మీకీ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన మంత్రి గంగుల

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గంలో వాల్మీకీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని వాల్మీకి నగర్‌లోని ఆలయంలో వాల్మీకి విగ్రహానికి మంత్రి గంగుల కమలాకర్ పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందరర్భంగా కాలనీకి చేరుకోగానే మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. వాల్మీకీ మహరాజ్‌కి జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం పలువురు బోయ వాల్మీకీ నాయకులు మంత్రి గంగులను శాలువాలతో సత్కరించారు. అనంతరం వాల్మీకీ కులస్తులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, బీఆర్ఎస్ నాయకులు, బోయ వాల్మీకీ నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.



## కళ్లకు నీళ్లు తెప్పిస్తున్న.. ఉల్లిధరలు.. కిలో 100 రూపాయలు

### గరిబోళ్లకు ఉల్లి ఆమడదూరం.. సర్కార్ దృష్టి సారించాలి..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

పేద, మధ్య తరగతి కుటుంబాలకు అనునిత్యం అవసరమున్న వంట వస్తువు ఉల్లి గడ్డలు. ఆ ఉల్లిగడ్డల ధరలు వింటేనే గడ్డలు కోయకుండానే కళ్లకు నీళ్లు వస్తుంటాయి. గత నెల రోజుల క్రితం కిలో 20 రూపాయలు పలికిన ఉల్లిధరలు.. ఆకస్మాత్తుగా రోజుకు 10 రూపాయల చొప్పున పెరుగుతూ వచ్చి శనివారం పాత జిల్లా పరిధిలోని అన్ని ముఖ్య పట్టణాలలో, గ్రామాలలో ఉల్లి కిలో ధర వంద రూపాయలు పలుకుతుండడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు గగ్గోలు పెడుతున్నారు. కరీంనగర్ జిల్లా ప్రాంతంలోని నాందేడ్, సొలాపూర్, జాల్నా, ఫర్బిని, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా, గుజరాత్ రాష్ట్రం నుండి ఉల్లిగడ్డ ఇక్కడ దిగుమతి అవుతూ ఉంటుంది. ఆ ప్రాంతాలలో ఉల్లిగడ్డ పంట సమృద్ధిగానే ఉన్నట్టు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అయినప్పటికి మధ్యదళారులు, పెట్టుబడిదారులు, ఎక్కువ రోజుల పాటు ఆగే తెల్ల ఉల్లిగడ్డను ఎసి గోదాంలలో నిల్వ చేస్తున్నట్లు జనం వాపోతున్నారు. బడా పెట్టుబడిదారుల కృత్రిమ కొరత వల్ల రెండు రూపాయల నుండి 10రూపాయలు దొరికే ఉల్లిగడ్డ ఒక్కసారిగా మార్కెట్‌లో వంద రూపాయలు కావడం పట్ల ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఒకనాడు దేశ రాజధాని ఢిల్లీలో ఉల్లిగడ్డ ధరలు ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహించిన ప్రజలు అక్కడ ప్రభుత్వాన్ని కూల్చివేసిన సంఘటనలు ప్రజలు ఇక్కడ గుర్తు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో హోల్‌సేల్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, ప్రజలను దోచుకుంటున్నారని, ఈ దొపిడిదారులపై ప్రభుత్వాలకు అజామాయిషీ లేకుండా పోయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గడిచిన సంవత్సర కాలంలో ఉల్లిగడ్డ వంద రూపాయలకు కావడం ఇది మూడోవసారి అని, ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు. పాలక ప్రభుత్వాలు.. ఓట్లమీద, సీట్లమీద ఉన్న శ్రద్ద బడుగు జీవుల నిత్యవసర వస్తువుల మీద లేదని జనం తూర్పారా పడుతున్నారు. గడిచిన వారం రోజుల్లో వంద రూపాయలకు కిలో ఉన్న అల్లం 150 రూపాయలు కావడం, 120 రూపాయల కిలో ఉన్న ఎల్లిగడ్డలు 280 రూపాయలు కావడం పట్ల ప్రజలు పాలకులపై



నిరసన వ్యక్తం చేస్తున్నారు. 22 రూపాయల నుండి 30 రూపాయలు ఉన్న గోదమలు, శనివారం నుండి మార్కెట్‌లో 42 రూపాయలకు పెరగడంతో గోదుమ ఉత్పత్తులపై రేపటి నుండి ధరల్లో తీవ్ర ప్రభావం చూపనుంది. ఉల్లిగడ్డల ధరలపై కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే దృష్టి సారించి, బయట దేశాలకు సరఫరా నిషేదించి, బ్లాక్ మార్కెట్‌కు తరలిపోయిన ఉల్లిగడ్డలను తక్షణమే ఓపెన్ మార్కెట్‌కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఉల్లిగడ్డ ధరలు ప్రజలకు కన్నీరు పెట్టిస్తే రేపు జరగబోయే ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీలకు ప్రజలు 5సంవత్సరాల పాటు కన్నీరు తెప్పిస్తారని ప్రజలు తెగేసి చెబుతున్నారు. పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, తూనికలు-కొలతల శాఖ అధికారులు కృత్రిమ ఉల్లిగడ్డల కొరతపై కొరడ జులిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులను అరెస్టు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జిల్లా టాస్క్ ఫోర్స్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కరీంనగర్ జమ్మికుంట పట్టణం, మండలంలోని వావిలాల, కోరపల్లి గ్రామాలలో విస్తృతంగా దాడులు నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులను అరెస్టు చేశారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బత్తిని రాణి, పల్లపు వెంకన్న, కట్కూరి సందీప్, పుల్లూరు వసంత లను వ్యక్తులు అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా దాడి చేసి వారిపై కేసులు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సిఐ కె నాగేశ్వర్ రావు, జమ్మికుంట ఎక్సైజ్ సిఐ ఎండి. అక్బర్ హుస్సేన్ తెలిపారు. ఈ దాడులలో నాలుగు కేసులు నమోదు చేసి వారి నుండి 65 మద్యం సీసాలు, 24 బీర్ సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా కోరపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి వసంత అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి మద్యాన్ని స్వాధీనం



చేసుకుని సుమారు మద్యం విలువ రూ. 6732 ఉంటుందని తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ ఎస్‌డి మోసిన్, కానిస్టేబుల్ కుమార్ యాదవ్, సిహెచ్ రవి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధీ హామీ పథకంపై క్షేత్రస్థాయి తనిఖీలు..



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలో శనివారం 2022 - 2023 ఆర్థిక సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకంలో జరిగినటువంటి పనులకు సామాజిక తనిఖీ బృందం, ఉపాధీ హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడివో గుండె బాబు, ఎంపివో జి. విమల, ఎస్‌టిఎం వేణు, ఎస్ఆర్పీ టి. రఘు ల ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఆర్పీ రఘు ఉపాధీ హామీ పథకంలో కూలీలకు సంబంధించి నాలుగు కోట్ల రూపాయల చెల్లింపులు 2022 - 23 వ సంవత్సరంలో చేయడం జరిగింది. దీనికి సంబంధించి 12 టీములుగా సామాజిక తనిఖీ బృందం వారు వారం రోజుల లోపు ప్రతి గ్రామంలో జరిగిన ఉపాధీ హామీ పనులకు సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు మాట్లాడుతూ సామాజిక బృందానికి పూర్తిస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు సహకరించి ప్రశాంత వాతావరణంలో సామాజిక తనిఖీ పూర్తి చేసే విధంగా తోడ్పడాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపివో, ఈసీ, ఏపివో, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ బృందం డిఆర్పీలు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, కంప్యూటర్ అపరేటర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయి బ్రహ్మణ కులస్థులు..

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన నాయి బ్రహ్మణ కులస్థులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇతర పార్టీల నాయి బ్రహ్మణ శ్రేణులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా ఎమ్మెల్సీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్ర అభివృద్ధిని చూసి కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతుండడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా నాయి బ్రహ్మణ సోదరులు రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కౌశిక్ రెడ్డిని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు..

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో బోయ కులస్థులు ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కమలాపూర్ సిఐ సంజీవ్, ఎస్ఐ కరుణాకర్ పాల్గొన్నారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోయ కులస్థుల గౌరవ అధ్యక్షులు సారయ్య, అధ్యక్షులు పున్నం చందర్, ఉపాధ్యక్షులు నరేందర్, కార్యవర్గ సభ్యులు రవి, రాజేందర్, సాంబయ్య, కొండల్, ఓదెల్, కృష్ణమూర్తి, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# హుజూరాబాద్ వార్త

## జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ కమిటీ నియామకం



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటి సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆమోదం మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యక్షులుగా పోతుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు రాజమౌళి, ముఖ్య సలహాదారులుగా పందిళ్ళ శంకర్, కార్యదర్శులుగా గుర్రపు మురళి, ఎండి. సలీం, సహాయ కార్యదర్శిగా లింగంపల్లి లింగారావులను నియమించారు. జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షులు గొట్టే ప్రభుదాస్, నాయకులు చిన్నింటి నాగేంద్ర, గడ్డం రమేష్, మొలుగూరి సమ్మయ్య, గుల్లి సమ్మయ్య, ఆకినపల్లి మహేందర్, జక్కే లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు...



జమ్మికుంట, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వొడితల ప్రణవ్‌ను ప్రకటించడం పట్ల శనివారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వొడితల ప్రణవ్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించినందుకు టపాసులు పేల్చి కొత్తపల్లి, రామన్నపల్లిలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సజ్జద్ మహమ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో నియోజకవర్గానికి చెందిన వొడితల ప్రణవ్ కి టికెట్ ఇవ్వడాన్ని హర్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలను ప్రతి గడపగడపకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండి సలీం, ఎగ్గని శ్రీనివాస్, సతీష్ రెడ్డి, ముద్దమల్ల రవి, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ దౌలత్, ఎన్ఎస్‌యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్, ఎన్ఎస్‌యుఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ పర్వేజ్, నవీన్, ప్రణయ్, సాగర్, రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దిని చూసి బిఆర్ఎస్‌ను గెలిపించండి

పెగడపల్లి - ప్రభాతవార్త :

అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు పెగడపల్లి మండల కేంద్రంలో ఇటింటా ప్రచారం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదారాపు కర్ణాకర్ రావు, తాటిపాముల రాజు, గంద్ర ప్రవీణ్ రావు, బొమ్మెన స్వామి. తడకమట్ల శ్రీనివాస్ రెడ్డి, బోగ లక్ష్మీనారయణ, తోడెటి లోకేష్ యాదవ్, బత్తుల ప్రధీప్, బొమ్మెన సుధాకర్, పద్మ, గంగవ్వ తదితరులు ఉన్నారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేస్తా

**- గేట్ మీటింగ్‌లో కార్మికులకు హామీ**
**- డబ్బులు ఇప్పించడంతోపాటు మోసగాళ్లను జైలుకు కూడా పంపిస్తా**
**- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ (ఆర్‌ఎఫ్‌సిఎల్) కర్మాగారంలో ఉద్యోగాల కోసం డబ్బులు పెట్టి మోసపోయిన వారందరికీ పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితుల అందరికీ పూర్తి స్థాయిలో డబ్బులు ఇప్పించి, నూటికి నూరు శాం న్యాయం చేస్తానని మక్కాన్‌సింగ్ ఆర్‌ఎఫ్ సిఎల్ గేట్ ముందు కార్మికులకు బహిరంగంగా హామీ ఇచ్చారు. శనివారం ఉదయం ఆర్‌ఎఫ్‌సిఎల్ గేట్ ముందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. నిరుద్యో గులు అయిన వందలాది మది కార్మికులు దళారుల మాయ మాటలు నమ్మి అనేక మంది మోసపోయారని ఆయన అన్నారు. ఈ ఉద్యోగం కూడా లభించని వాందరికీ వారు దళారులకు ఇచ్చిన డబ్బులు నూటికి నూరు శాతం డబ్బులు వాపస్ ఇప్పిస్తానని ఆయన తెలిపారు. కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. మూత పడిన ఎఫ్‌సిఐని కాంగ్రెస్ ప్రభుత్వం పునః ప్రారంభం చేసి ఈ ప్రాంతం వారికి ఉద్యోగాలు కల్పించాలని ఆర్‌ఎఫ్‌సిఎల్‌ను తీసుకొస్తే స్థానిక శాసన సభ్యుడు ఉద్యోగాలు అమ్ముకున్నారని ఆయన ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజల భూములు ఇచ్చి ఊరును త్యాగం చేసిన పిల్లలు డిగ్రీ, పీజీలు చదివిన కూడా కూలీ పనికి లక్షల రూపాయల డబ్బులు పెట్టి కొనసాగిల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉద్యోగాల కోస డబ్బులు పెట్టి మోస పోయిన కుటుంబాలకు ఖచ్చితంగా 100శాతం డబ్బులు ఇప్పిస్తానని, వారిని జైలుకు పంపిస్తామని అన్నారు. అప్పులు చేసి ఉద్యోగం కోసం డబ్బులు పెడితే ఉద్యోగం రాక, నా పిల్లలు నా తల్లి నా కుటుంబం ఏమైపోతాదో అని డబ్బులు అడిగితే బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయాలని, ఈ దోపిడీ పాలనకు బొంద పెట్టాలని కోరారు. ఈ దోపిడీ పాలకులను ప్రతీ ఒక్కరూ ప్రశ్నించాలని అన్నారు. తనను రాజకీయంగా అంతం చేయాలని చూస్తున్నారని అన్నారు. నిన్న ఒక్క తల్లి కడుపు మండి ఓట్ల కోసం వచ్చిన శాసన సభ్యుడిని నిలదీసిన తల్లికి హ్యాండ్సప్ తెలిపారు. కార్మికులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ఉండాలని, మీకు అండగా నేనున్నానని, నాపై కేసులు పెట్టిన, జైలుకు పంపిన మీ పక్షాన పోరాటం చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ప్రతీ కార్మికుని పనికి తగ్గ వేతనం ఇప్పిస్తానని అన్నారు. నేను మీ కుటుంబ సభ్యునిగా గత 25 సంవత్సరాలుగా రామగుండం ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్నానని, తనకు చేతి గుర్తుకు ఓటు వేసి ఒక అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులున్నారు.

## వకీలుపల్లి గనిలో ఘనంగా 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి స్థాయి 54వ వార్షిక భద్రత పక్షోత్సవాలు సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో అత్యంత ఘనంగా శనివారం జరిగాయి. భద్రత పక్షోత్సవాలకు ఏరియా జిఎం ఎల్‌వి.సూర్య నారాయణ, ఆర్జీ రీజియన్ జిఎం రక్షణ ఎస్.సాంబయ్య, భద్రత కమిటీ కన్వీనర్ అండ్ ఎస్ఓటూ డైరెక్టర్ ఆపరేషన్ డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భద్రత కమిటీ కన్వీనర్ అండ్ ఎస్ఓటూ డైరెక్టర్ ఆపరేషన్స్ డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ భూగర్భ గనులలో వకీలుపల్లి గనికి 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్న గనిగా మంచి గుర్తింపు ఉందని, నిర్లక్ష్యంతో పని చేస్తే ప్రమాదాలు జరుగుతాయని, రక్షణ నియమాలను పాటిస్తూ జీరో ప్రమాదాల లక్ష్యంగా అధికారుల సూచనల మేరకు సమష్టి కృషితో పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ మాట్లాడుతూ కొత్తగా కంపెనీలోకి వస్తున్న యువ ఉద్యోగులకు రక్షణ సూత్రాలపై అవగాహన పెంచాల్సిన బాధ్యత సీనియర్ ఉద్యోగులపై, సూపర్ వైజర్స్‌పైన ఉంటుందని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ సంస్థ అభివృద్ధి పాటు పడాలని తెలిపారు. 2021 సంవత్సరానికి గాను ట్రస్ట్ ఏరియాకు సంబంధించి వకీలుపల్లి గనికి మొదటి బహుమతిని అందించడం జరిగిందని, అలాగే పనిలో నైపుణ్యం కనబరిచిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. రక్షణపైన ఉద్యో గులు ప్రదర్శించిన నాటిక, పాటలు ఆహువా నితులను ఎంతగానో అలరించాయి. అతిథులు ఉద్యోగులతో కలిసి రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో గని ప్రాజెక్ట్ అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి, భద్రత కమిటీ సభ్యులు బి.శ్రీనివాస్ రావు, ఎం.రామకృష్ణ, ఎస్.సాదానందం, అబ్దుల్ నబీ జీనియర్, కె.అమర్నాథ్ రెడ్డి, బి.కృష్ణ ప్రసాద్, వై.శ్రీనివాస్, బి.సురేష్, జి.పృథ్వీ, నర్సింహా రావు, బి.రవీందర్, రవి కిరణ్, ఎర్రన్న, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, రక్షణాధికారి రాంకుమార్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, వకీలుపల్లి గని ఉద్యోగులు, భద్రత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఉచిత విద్యను ఉత్త మాట చేసిన కెసిఆర్‌ను చిత్తు చిత్తుగా ఓడించాలి

**- కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఉచిత విద్యను ఉత్త మాట చేసిన కెసిఆర్‌ను చిత్తు చిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోట్లాడి తెలుచ్చుకున్న తెలంగాణలో నిధులు, నియామకాల విషయంలో నిధులన్ని కెసిఆర్ ఇంటికే, నియామకాలు కూడా కెసిఆర్ ఇంటికే చేరాయని, ఏ ఒక్క నిరుద్యోగ యువతీ, యువ కులకు ఉద్యోగాలు రాలేదని, కేజీ టూ పీజి ఉచిత విద్యను ఉత్తమ మాట చేసిన కెసిఆర్‌ను కూడా చిత్తు చిత్తుగా ఓడించి, బడుగు, బలహనీ వర్గాలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా ప్రజలందరూ సంసిద్ధంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేయడమే కాకుండా మొదటిసారిగా జరిగిన తెలంగాణ ఎన్నికల్లో దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేయడం, అదేవిధంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో ఉద్యోగాల పేరుతో అనేక రకాలుగా కల్లబొల్లి మాటలతో కబుర్లు చెప్పడమే తప్ప అభివృద్ధికి శూన్యంగా మార్చిన కెసిఆర్‌కు బహుజనులంతా తగిన రీతిలో బుద్ధి చెప్పి, బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగంతోపాటు అంతర్గాం మాజీ సర్పంచ్ తమనవేని కొమురయ్య యాదవ్, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు వైద్య నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శంకర్ నాయక్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి తిరుపతికి శనివారం ఘన సన్మానం చేశారు. తెలంగాణ చౌరస్తా వద్ద మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్, గడ్డం తిరుపతి, అనుమ రాములు, దేవనపల్లి చక్రపాణి, మార్క రాజు, అరుణ్, శ్రీనివాస్, కుమార్, విజయ్, సతీష్ తదితరులున్నారు.

## రుద్రంగిలో కవాతు నిర్వహించిన కేంద్ర సాయుధ బలగాలు, సిఐ, ఎస్ఐ, పోలీసులు

రుద్రంగి, ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ కిరణ్ కుమార్ అన్నారు. శనివారం



రుద్రంగి మండల కేంద్రంలో కేంద్ర సాయుధ బలగాలతో గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ..... గ్రామాల్లో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా నిఘా, పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఎన్నికల నియామవళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. గత ఎన్నికల్లో అల్లర్లు, గొడవలు జరిగిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో పలువురిని బైండోవర్ చేసామన్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బుపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్, కేంద్ర సాయుధ బలగాల సిఐ నవీన్ వర్మ, కేంద్ర సాయుధ బలగాల సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తనే అభివృద్ధి

**జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం**

రుదగ్రంగి ప్రభతవార్త :

బీఆర్‌ఎస్‌తనే అభివృద్ధి సాధ్యమైవుతుందని జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రుద్రంగి మండల కేంద్రంలో 7,8,9 వార్డులలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి చల్మెడ లక్ష్మీనరసింహరావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి పభ్రుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మట్లా డుతూ బంగారు తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ ఆహర్నిశలు కృషి చేస్తున్నా రన్నారు. సీఎం కేసీఆర్ హయంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందు తున్నాయన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసిం హరావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.మార్కెట్ కమిటీ చెర్మన్ కంటెరెడ్డి, నాయకులు జమీల బేగం, మంచె రాజేశం, కేసీరెడ్డి నర్సరెడ్డి,గణేష్, కమలాకర్, లక్ష్మణ్,గెంటె ప్రశాంత్, మంచె రమేష్, మల్లేశం పాల్గొన్నారు.

# అసెంబ్లి ఫలితాలలో కాంగ్రెస్‌దే హవా

**- పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్**

చొప్పదండి ప్రభాతవార్త:



రానున్న అసెంబ్లి ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీదే హవా కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి నియోజక వర్గం నుండి మేడిపల్లి సత్యంకు, హుస్నాబాద్ నియోజకవర్గం నుండి మాజి ఎంపి పొన్నం ప్రభాకర్‌కు, కాంగ్రెస్ అదిష్టానం పార్టీ టికెట్టును కేటాయించడంతో స్థానిక ఎన్‌టిఆర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. హుస్నాబాద్ నుండి పొన్నం ప్రభాకర్ బారీ మేజార్టీతో గెలిచి బిసి మంత్రిగా కాబోతున్నారని చొప్పదండి నియోజకవర్గంలో మేడిపల్లి సత్యం 70 వేల పై చిలుకు ఓట్ల మేజార్టీతో గెలుస్తున్నారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్‌గౌడ్, పట్టణ ఎస్‌సి సెల్ అద్యక్షులు సంబోజి సునిల్, యువత మండల ప్రతినిధి కనుమల్ల రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా ఎస్‌సి సెల్ ఉపాధ్యాక్షులు కడారి శంకర్, యూత్ మండల అద్యక్షులు పెద్ద రాజేందర్, నాయకులు అకిల్, వెల్మ రాజిరెడ్డి, బొడిగే తిరుపతి, కళ్యాణపు శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు మావురం రాములు, తదితరులు పాల్గోన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో పల్లికి సేవ

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఉదయం అభిషేకాలను అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించారు. శనివారం చంద్రగ్రహణం ఉండడంతో పల్లకి సేవను మద్యాహ్నాం నిర్వహించారు. అశేష భక్తజన సంద్రంలో జ్ఞాన సరస్వతి లక్ష్మిదేవి, లలితాదేవి లను కొనియాడుతూ భక్తులు పల్లకిసేవలో తరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్, సహాయ అర్చకులు దీకొండ అభిరామ్ శర్మ భక్తులకు పూజల అనంతరం ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం మద్యా హ్నాం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవా కార్యక్రమాలను యదావిధిగా కొనసాగించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అన్నప్రసాదాలను వడ్డించి వారి సేవలను అందించారు.



అన్నదానంలో సుమారు 500 మందికిపైగా భక్తులు పాల్గోన్నారు. ఆలయంలో అమ్మ వారి ప్రతిభ ఉన్న డాలర్ పసుపు కుంకమ అక్షంతలను భక్తులకు అందజేశారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయండి

**- అభివృద్ధి చేసేటోన్ని అందుబాటులో ఉండేటోన్ని మరొకసారి దీవించండి**

**- బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:



అభివృద్ధి సంక్షేమం చూసి ఓటు వేయ్యాలని చొప్పదండి బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని కోట్ల, సర్వరెడ్డిపల్లి, ముప్పిడినర్సయ్యపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో నవంబర్ 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిఆర్ ఎస్ అధినేత ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ ఎన్నికల మేని ఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని, అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉందని అన్నారు. మేనిఫెస్టో, అభివృద్ధి సంక్షేమ పథ కాలను చూసి ఓటు వేయ్యాలని అన్నారు. తెల్లరేషన్ కార్డుఉన్న ప్రతి పేదింటికి కెసిఆర్ బీమా పథకం క్రింద ఐదు లక్షల రూపాయలు బీమా ఇవ్వడం జరుగు తుందని అన్నారు. ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణి చేస్తామనడం, ప్రతి పేదింటి మహిళకు 400 రూపాయలకే సిలెండర్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటిం చారని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఆసరాను ఐదువేల రూపాయలు, దివ్యాంగులకు ఆరువేల రూపాయలకు పెంచడం, అభాగ్యులకు ఆర్థిక భరోసానిస్తుందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు పంట పెట్టుబడి సాయాన్ని 16 వేల రూపాయలకు పెంచడం జరగుతుందని అన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రైతులను, మహిళలను, అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించడం కెసిఆర్ కార్యదక్షతను తెలియజేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుందని తెలిపారు. 60 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హనుమాన్ దేవాలయం కొండగట్టులో రూపుదిద్దుకోబో తుందన్నారు. గతంలో నెర్రెలు బారిన నేలలు, బీడు భూములు కనిపించేవని, ముఖ్యమంత్రి కెసిఆర్ దృఢ సంకల్పంతో తెలంగాణ భూములు పచ్చబడ్డాయని అన్నారు. ఎటు చూసినా పచ్చని పంట పోలాలు దర్శనం ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## మంథని డివిజన్ అసెంబ్లీ ఎన్నికల మీడియా కన్వీనర్‌గా ఇనుముల

మంథని - ప్రభాతవార్త



మంథని డివిజన్ అసెంబ్లీ ఎన్నికల కా ంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్‌గా డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్‌ను నియమిస్తూ డిసిసి అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేయగా శనివారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నియామక పత్రాన్ని అందించారు. మంథని, ముత్తా రం, కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి అవసరమైన మేరకు మీడియా సహాకారం తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సతీష్‌కు సూచించారు. కాగా తన నియామాకానికి కృషి చేసిన మంథని ఎమె ్మల్యే శ్రీదర్‌బాబుకు డిసిసి అధ్యక్షుడు మక్కాన్ సింగ్‌కు యువనాయకుడు దుద్దిళ ్ల శ్రీనుబాబుకు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, బిసిసెల్ అధ్యక్షులు ఐలి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, మంథని మండల ప్రచార కన్వీనర్ ఓడ్నాల శ్రీనివాస్, నాయకులు కుడుదుల వెంకన్న, గోటికార్ కిషన్, పార్వతి కిరణ్, పర్శవేన మోహన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## బిసిలకు యాభై శాతం పదవులు కేటాయించాలి

**- రాష్ట్ర అద్యక్షులు కొండ గంగయ్య**

చొప్పదండి ప్రభాతవార్త:



పద్మశాలి జాగృతి సమితి ఆద్వర్యంలో జగిరిన ముఖ్య సమావేశంలో పద్మశాలి జాగృతి సమితి రాష్ట్ర అద్యక్షులు కొండ గంగయ్య మాట్లాడుతూ బిజేపి పార్టీ అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించడం ఇదే ప్రథమం అదేవిధంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కూడా తమ వైఖరిని స్పష్టం చేయాలని అన్నారు. రాబోయే మంత్రి వర్గంలో బిసిలకు యాభైశాతం పదవులు కేటాయించాలని అన్నారు. బిసి విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఫీజులు సకాలంలో చెల్లించి వారి భవిష్యత్తుకు హమి ఇవ్వాలని తెలిపారు. జనాబాలో 55% ఉన్న బిసిలకు స్పష్టమైన హమీలు ఇవ్వకుండా ఎన్నికల గోదాలో దిగుతున్న రాజకీయ పార్టీలకు బిసిలు తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్బంగా వారు తెలిపారు. అన్ని పార్టీలు బిసిలకు ఏమి చేస్తారో వారియొక్క మ్యానుఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు చెట్టిపల్లి వెంకటస్వామి, నాయకులు మారంపల్లి నాగభూషణం, సిరిపురం భాస్కర్, దూస కైలాసపతి, సిరిపురం శ్రీనివాస్, అనుమల్ల ఆంజనేయులు, చీకట్ల తిరుపతి, తాళ్లపల్లి రవి, చిట్యాల సత్యనారాయణ, దుంపేటి శ్రీనివాస్, సిరిపురం రవికుమార్, తదితరులు పాల్గోన్నారు.

## నేషనల్ ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన గోస్కుల శ్రీనిజ

చొప్పదండి ప్రభాతవార్త:



స్థానిక పట్టణానికి చెందిన శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థిని నేషనల్ ఇన్‌స్పైర్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈ స్కాలర్‌షిప్ ఇంటర్ మార్కుల ఆదారంగా ఎంపిక కావడం హర్షనియమని కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థిని ఐదు సంవత్సరాల పాటు సంవత్సరానికి 80000 వేల రూపాయలు పొందుతరాని పేర్కొన్నారు. అనంతరం కళాశాల తరుఫున సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌ఆర్‌డి స్కాలర్‌షిప్‌కు ఎంపికైన కె. సహాన, సిహెచ్ ప్రవళిక, ఎస్. నమితశ్రీ, జి. సుప్రియ, ఎ. ప్రవళిక, ఎస్. చరణ్‌లను కళాశాల యాజమాన్యం అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో చదివి నేషనల్ స్కాలర్‌షిప్‌తో పాటు రాష్ట్రస్థాయి స్కాలర్‌షిప్‌కు ఎంపికైన గొస్కుల శ్రీనిజ ను అభినందించి రాష్ట్రస్థాయి స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు సంవత్సరానికి పదివేల రూపాయలు ఐదు సంవత్సరాలు పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వెంగళ హరిప్రసాద్, అద్యాపక బృందం జగన్, ఆంజనేయులు, మౌనిక, స్వప్న, అనూష, రేఖ, రాజేశం, చారి. గంగాధర్ విద్యార్థులు పాల్గోన్నారు.

# ప్రజల్లో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్
- గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని పద్మ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ విశ్వాసం కొల్పోయిందని అన్నారు. రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్తారని తెలిపారు. సంక్షేమాలకు నిలయమైన కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**ఓట్ల కోసం ప్రచారానికి వచ్చే బిఆర్ఎస్ నాయకులను ప్రజలు నిలదీయాలి**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైద్య శివ ప్రసాద్**

దళిత బంధు, బిసి బంధు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, రుణ మాఫీపై బిఆర్ఎస్ నాయకులను నిలదీయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైద్య



శివ ప్రసాద్ ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆరణ చూసి ఓర్వ లేక బిఆర్ఎస్ నేతలకు కండ్లు మండుతున్నాయంటూ ఫైర్ అయ్యారు. సిరిసిల్లలో బిఆర్ఎస్ నాయకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందని, వాళ్లకు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. స్వరాష్ట్ర కలను నిజం చేసిన కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి, ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఆర్మీ అధికారి పేరుక రాజు నంది పురస్కారంకు ఎంపిక

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ అధికారి పెరుక రాజు స్వర్ణ ఖంకనం, నంది పురస్కారానికి ఎంపికయ్యారు. రాజు తెలుగుతోపాటు వివిధ భాషల్లో కవిగా, రచయితగా, అను వాదకుడిగా, గేయకుడిగా సాహిత్యంలో చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా ప్రతిష్టాత్మక మైన స్వర్ణ కంకణం అండ్ నంది పురస్కారంకు ఎంపికైనట్లు కళా సాంస్కృతిక వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డు ప్రతి సంవత్సరం అందజేస్తారు. రాజు ఆంబుష్, పేట్రోలింగ్, మార్చింగ్, తుపాకుల మధ్య విరామం దొరికినప్పుడల్లా సాహితీ సాగు చేసే కూలీ రైతు బిడ్డ వేలల్లో కవిత్వం, వందల్లో కథలు, అనువాదాలు చేశాడు. ఇంత వరకు 13 సాహితీ సంపుటాలు వెలువరించాడు. ఇంకా పలు సంపుటాలు పురుడు పోసుకోనున్నాయి. రాజు దేశ రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో పంజాబ్‌లో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం హైదరాబాద్‌లో ఆదివారం జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును డాక్టర్ పెరుక రాజు అందుకోనున్నారు.

## బిసిలను ఇబ్బందులను గురి చేస్తే ఊరుకోం

చందుర్తి, ప్రభాతవార్త.



బిజెపి పార్టీలో బిసిలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని బిసి సెల్ మండల అధ్యక్షులు మోత్కుపల్లి మధు యాదవ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేములవాడ టికెట్ అడిగిన బిసి మహిళ తుల ఉమాపై భౌతిక దాడులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడటం శోచనీయమన్నారు. వేములవాడ నియోజక వర్గం ఇప్పటి వరకు దొరల పాలనలో మగ్గతుందన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా నోటా బిసిలలో ఆత్మ గౌరవాన్ని గుర్తించిన వేల వేములవాడ నియోజక వర్గంలో బిసి బిడ్డ మహిళా అయిన తుల ఉమాకు టికెట్ ఇవ్వాల్సిందిగా బిసి సామాజిక వర్గం కోరుతుందని అన్నారు. రాష్ట్రంలో 62శాతం ఉన్న బిసిలకు అవకాశం కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర నాయకత్వాన్ని కోరారు. టికెట్ ప్రకటన ఆలస్యం కావడంతో కార్యకర్తలు, అభిమానుల మధ్య అయోమయ పరిస్థితి నెలకొందని, సంయమనం పాటించాల్సిన నాయకులు, సిద్ధాంతాలు గల పార్టీ అంటూనే పలానా వారికి టికెట్ వస్తేనే పార్టీకి పని చేస్తాం లేకుంటే లేదు... అనే పద్ధతిలో పత్రికా ప్రకటనలు చేయడం పార్టీ సిద్ధాంతాలు కాకుండా వ్యక్తి సిద్ధాంతాలనే పార్టీ సిద్ధాంతంగా ప్రకటిస్తున్నారని అన్నారు. పార్టీ పరువు కాపాడాల్సిన జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గ ఇన్‌ఛార్జిలు వారి నేతృత్వంలోనే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నట్లు తెలిపారు.

## అందుబాటులో ఉంటూ సేవ చేస్తా

- ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి
- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ

చందుర్తి, ప్రభాతవార్త.



రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో పర్యటించి, పెరుక సంఘం, మున్నూరు కాపు సంఘం, ముదిరాజ్ సంఘ కుల సంఘ సభ్యులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సేవ చేసే ధృకృథంతో ముందుకు వచ్చానని,త నకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. గెలిచిన వెంటనే కుల సంఘాల భవన నిర్మాణాలకు, పెండింగ్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, కిషన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, మండల పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, నాయకులు బైరగోని రమేష్, దప్పుల అశోక్, లింగాల మల్లయ్య, బత్తుల కమలాకర్, కుమ్మరి మల్లయ్య తదితరులున్నారు.

## రాజన్న ఆలయం మూసివేత

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని రాహుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా సాయంత్రం 4గంటల 15 నిమిషాల తరువాత మూసివేశారు. తిరిగి రేపు ఆదివారం రోజున ఉదయం 6గంటలకు పుణ్య వచనం, ఆలయ సంప్రోక్షణ సుప్రభాతం, ఆలయ శుద్ధి ప్రాతక్కాల పూజ తరువాత భక్తులకు స్వామి వారి దర్శన ప్రవేశం కల్పిస్తారు.

## వేలం పాటలో దక్కించుకున్న అమ్మవారి చీరల, కలశం నగదును అందజేత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పరమేశ్వరీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గా దేవి అమ్మవారి చీరల, కలశం వేలంపాటలో దక్కించుకున్న రూ.1,06,400 (ఒక లక్ష ఆరు వేల నాలుగు వందలు) రూపాయలను స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పరమేశ్వరీ ఉత్సవ కమిటీ సభ్యులకు మండల కుర్మ సంఘం అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్ అందజేశారు. ఈ సందర్భంగా నగదును అందజేసిన ఎగుర్ల కరుణాకర్‌కు



కలశం అందజేసి, ప్రజా ప్రతినిధులను, ఎస్ఐని, కరుణాకర్‌ను ఎ పరమేశ్వరీ దేవీ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు కరుణాకర్ కుటుంబంపై, మండల ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోడి అంతయ్య, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి, వార్డు మెంబర్ రెడ్డి పరుశ రాములు, కందుకూరి రామగౌడ్, మల్లికార్జున్, అనిల్ గౌడ్, మహేష్, పరమేశ్వరీ, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చందుర్తి, ప్రభాతవార్త.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన నిర్వహకుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ అన్నారు. శనివారం చందుర్తి మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం ప్రారంభించాలని, ప్రభుత్వం ఒత్తిడి తెస్తుందని, అల్పాహారానికి 10 రూపాయలు మాత్రమే ప్రభుత్వం అందజేస్తే ఇవి దేనికి సరిపోవని అన్నారు. ప్రభుత్వమే అల్పాహారాన్ని స్వయంగా అందజేయాలని అన్నారు. అలాగే కోడిగుడ్లకు అందిస్తున్న ఐదు రూపాయలు కూడా సరిపోక రెండు రూపాయలు అప్పు చేయడం జరుగుతుందని అన్నారు. రాగి జావా బిల్లులు కూడా రాలేదని తెలిపారు. మధ్యాహ్న భోజన బిల్లులు కూడా సక్రమంగా రావడం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వహకులు లావణ్య, విజయ, లక్ష్మి, రాజవ్వ, పద్మ, సత్తవ్వ, దేవమ్మ, ఎండి.రజియా తదితరులున్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆది శ్రీనివాస్‌కు ఘన సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త.



కొనాయిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు. రేణుక మాత ఎల్లమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కోనాయిపల్లి గ్రామంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకల్ బిడ్డను ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపాలని గ్రామ ప్రజలను కోరారు. తాను నాలుగు సార్లు ఓడిన ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. అధికార పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థి ఈ ప్రాంతంతోని సంబంధం లేని వ్యక్తిని ప్రజలందరూ తగిన రీతిలో ఓటు ద్వారా ఓడించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన 9 సంవత్సరాలు దాటిన ఏ ఒక్కరికి కూడా న్యాయం జరగలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిలుక రమేష్, సాయిని అంజయ్య, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, లింగంపల్లి కిరణ్, సాబీర్, వస్తాది కృష్ణ, నీలం గురవయ్య, గంటల ప్రకాష్, గోలి తిరుపతి, కూర దేవయ్య, షేక్ ఫిరోజ్, గికూర సాయి తదితరులున్నారు.

# కొండగట్టులో లాడ్జీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీసులు

**మల్యాల, ప్రభాత వార్త:**

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు దిగువ ప్రాంతంలో కలిగిన ప్రైవేట్ లాడ్జీలను శనివారం మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా లాడ్జీలలో అసాంఘిక శక్తుల కదలికలపై ఎన్నికల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ఆరా తీశారు. లాడ్జీ నిర్వహకులు ఖచ్చితంగా రిజిస్టర్ నిర్వహణ చేపట్టి ఆధార్ కార్డు వివరాలు నమోదు చేయాలని, మద్యం, జూదంతో పాటు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. కాగా పలు లాడ్జీలలో ఉన్న వ్యక్తులను సామాగ్రిని తనిఖీలు చేసి విచారించారు. ఎన్నికల సందర్భంగా అసాంఘిక శక్తుల కదలికలపై ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని మల్యాల సిఐ కోటేశ్వర్ తెలిపారు. మల్యాల ఎస్ఐ తీగల అశోక్ కుమార్, స్వామితో పాటు హెడ్ కానిస్టేబుల్ పాషా, పోలీసులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దాసరి

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ లు బియ్యాల మాధవి ఐలయ్య, తీగల సదానందం, నాయకులు ముద్దసాని చేరాలు, ఎంబడి పోచాలు, ముద్దసాని రాజయ్య, దిడ్డిగి శంకరయ్య, రాంనేని తిరుపతి, రాంనేని స్వామి, రాంనేని శ్రీనివాస్, రాంనేని కొమురయ్య, రాంనేని రమేష్, దొంగరి రాకేష్, రాంనేని శ్రీనివాస్‌లు పెద్దపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ. పెద్దపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని అదే విధంగా కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందు ఉంచిన ఘనత మన బిఆర్ఎస్ పార్టీకి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ కుమార్, కన్వీనర్ కనికిరెడ్డి సతీష్, మాజీ ఎంపిపి బుద్దె రామస్వామి, గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, ఏఎంసి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, బోడకుంట మహేందర్, ఏఎంసి డైరెక్టర్ బుద్దె కుమారస్వామి, ధర్మకర్త చింతం మొగిళి, గోపతి ఎల్లయ్య, రాందేని స్వామి, ఎండి. సర్వర్, పడాల మల్లయ్య, కనికిరెడ్డి సురేష్, నాగపురి పైడి, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# యువకులంతా బిఅర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 28 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని బిఅర్ఎస్ యూత్ ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని వివిద ప్రాంతాల నుండి వచ్చిన యువకులు తమ ద్విచక్రవాహనాలపై స్థానిక రాజీవ్‌చౌక్ నుండి హనుమాన్‌పేట ఫ్లైఓవర్ మీదుగా బైపాస్ రోడ్డులోని వైదేహి వెంచర్‌లో గల బిఅర్ఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బిఅర్ఎస్ పట్టణ యువజన ఉపాధ్యక్షుడు యర్రమళ్ల దినేష్ అధ్వర్యంలో 150మంది యువకులు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బిఅర్ఎస్‌లో చేరారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు యువకులకు గులాభీ కండువాలు వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులంతా సమన్వయంతో బిఅర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మరోసారి రానున్నది సిఎం కెసిఅర్ ప్రభుత్వమేనన్నారు. బిఅర్ఎస్‌లో చేరిన వారిలో రవికుమార్, తులసికుమార్, ఇంద్రాచారి, సాయి, మహేష్, , సన్ని,మహేందర్, ప్రభు, శోభన్, మణిలున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భార్గవ్, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ,ఎండి మోసిన్‌అలీ,యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఉదయ్‌భాస్కర్, కట్టా మల్లేష్‌గౌడ్, పాలుట్ల బాబయ్య, గొంగిరెడ్డి సైదిరెడ్డి, సాధినేని శ్రీనివాస్‌రావు, అశోక్, మెరుగు సంజయ్,ఇరుగు వెంకటయ్య, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, పేరాల కృపాకర్‌రావు, గౌరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తుకాల్లో మోసలకు పాల్పడితే కఠిన చర్యలు

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 28 ప్రభాతవార్త**



తుకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ధాన్యం సీజన్ ప్రారంభం కానున్న తరుణంలో రైస్‌మిల్లుల వేబ్రిడ్జిలపై నిరంతరం పర్యవేక్షణ కొన సాగుతుందని తనిఖీల్లో డిఎ స్‌ఓ వెంకటేశ్వర్లు, సివిల్‌సప్లయ్ డిఎం నాగేశ్వర్‌రావు, తూనికల కొలతల శాఖ జిల్లా అధికారి రామకృష్ణలు పేర్కొన్నారు. శనివారం పట్టణ పరిధిలో పలు రైస్‌మిల్లుల వేబ్రిడ్జిలను పౌరసరఫరాలశాఖ అధికారులతో కలిసి అకస్మిక తనిఖీ చేసి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసే సందర్బంలో మిల్లర్లు తూకాల్లో మోసాలు చేసినట్లు కలెక్టర్‌కు అందిన ఫిర్యాదుల మేరకు తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు. తుకాల్లో అవకతవకలకు పాల్పడకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. తనిఖీలు చేసిన తదుపరి డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు, సివిల్‌సప్లయ్ డిఎం నాగేశ్వర్‌రావులు విలేకర్లతో మాట్లాడుతూ మిర్యాలగూడలో తనిఖీలు చేపట్టిన నాలుగు రైస్‌మిల్లులోని వే బ్రిడ్జిలలో ఎలాంటి తూకంలో తేడా రాలేదని తెలిపారు. రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డిటి జావీద్, అర్ఐ సురేందర్‌సింగ్‌లున్నారు.

# కోతల బెడదతో రైతులకు తీవ్ర నష్టం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలో కోతుల బెడదతో వేల, లక్షల విలువగల పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతు తునికి సాయిలు ఆదేవన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కోతులకు భయపడి తోటి రైతులు పంటలు వేయడం మాని ేస్తున్నారన్నారు. వేరుశనగ, మొక్కజొన్న, పండ్లతోటలు, కూరగాయల పంటలు వంటి పంటలు తీవ్ర నష్ట వాటిల్లుతుందన్నారు. పంట చేతులకు రాకముందే కోతులు నాశనం చేస్తున్నాయని, సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

# ఖతర్‌లో జువ్వాడి అభిమానుల సంబురాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావుకు టీపీసీసీ టికెట్ కేటాయించడంతో ఖతర్ దేశంలో సంబురాలు యూత్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ముద్దుబిడ్డ, మాజీ మంత్రి అభివృద్ధి ప్రధాత జువ్వాడి రత్నాకర్‌రావు ఆశయ సాధకులు కోరుట్ల ప్రజా గొంతుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల మీద అలుపెరగని పోరాటం చేసిన జువ్వాడి నర్సింగరావు రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తాడన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోహర్, సతీష్, రాహిల్‌ఖాన్, యాసిన్, రమేష్, చిరంజీవి, మహమ్మద్ ఖాజా, రాజన్, దావ, ఫరాజ్ అహ్మద్, బిషాల్ రాయ , శివ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

# చంద్రగ్రహణంతో కొండగట్టు అంజన్న ఆలయం మూసివేత

**మల్యాల, ప్రభాత వార్త:**

పాక్షిక చంద్రగ్రహణం మూలంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకి మూసివేశారు. తిరిగి ఆదివారం తెల్లవారుజాము ఐదు గంటలకి ఆలయంలో సంప్రోక్షణ నిర్వహించి తిరిగి ఆలయ ద్వారాలు తెరుస్తామని అధికారులు పేర్కొన్నారు. ఆదివారం ఆలయంలో శ్రీ స్వామికి ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు దర్శనం తో పాటు సేవలను యధావిధిగా కొనసాగించబడుతుందని అధికారులు తెలిపారు.

# రైల్వే 10వ నియోజకవర్గ డెలిగేటుగా గెలుపొందిన గుంపుల వాసి

**ఓదెల, ప్రభాత వార్త:**

సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ లో సికింద్రాబాద్ - బలర్షా ల మధ్య 10 నియోజకవర్గాల్లో ఈనెల 19న జరిగిన కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి లిమిటెడ్ ఎన్నికల్లో రైల్వే మజ్దూర్ యూనియన్ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల ఫలితాలు 27 శుక్రవారం ఫలితాలు తెలుపగా అందులో 10వ నియోజకవర్గ డెలిగేటుగా ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన ఉప్పుల రాజయ్య గెలుపొందారు. 10 నియోజకవర్గాల్లో ఆరింటిని రైల్వే మజ్దూర్ యూనియన్ కైవసం చేసుకుంది. అందులో డెలిగేటుగా గెలుపొందిన గుంపుల వాసి ఉప్పుల రాజయ్య జమ్మికుంటలో రైల్వే ఉద్యోగిగా కొనసాగుతున్నాడు. ఈయన ఎన్నికవ్వడం పట్ల సొంత గ్రామం గుంపులలో ఆయన మిత్రులు, తోటి సిబ్బంది, కుటుంబ సభ్యులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# ప్రగతి చక్రం పురస్కారాల ప్రధానోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని డిపోలో ప్రగతి చక్రం పురస్కారాలు -2023అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా అత్యధిక ప్రతిభ కనబరిచిన కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లకు ప్రశాంసప్రతాలు, క్యాస్ అవార్డులను డిప్యూటీ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ బాగుంటేనే మనం బాగుంటామని, ప్రతి ఒక్క పారామీటర్‌లో ప్రతి ఒక్కరు కష్టపడి సంస్థకి అత్యధిక ఆధాయం తీసుకురావాలని కోరారు. డిపో మేనేజర్ విజయమాధురి మాట్లాడుతూ కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించి, అత్యధిక ఆదాయం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జిపి.సింగ్, ఉద్యోగులు ఐఆర్‌కె.రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# 9వ ఇన్‌స్పైర్ జాతీయ స్థాయి విజేత దాసరి హర్షితకు మరో అరుదైన అవకాశం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

9వ జాతీయ ఇన్‌స్పైర్ అవార్డుల పోటీల్లో సత్తా చాటి జిల్లా పేరును ఇప్పటికే ఇనుమడింపజేసిన జిల్లా విద్యార్థినికి మరో అరుదైన అవకాశం లభించింది. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందనాపూర్ విద్యార్థినీ దాసరి హర్షిత (10వ తరగతి) నవంబర్ 4 నుంచి 11వ తేదీ వరకు జపాన్ రాజధాని టోక్యో వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సకూర కార్యక్రమంలో పాల్గొనాలని ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ నుంచి ఆహ్వానం అందినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ 14 నుంచి 16 వరకు ఢిల్లీ వేదికగా నిర్వహించిన 9వ జాతీయ ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శన పోటీలలో జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు పాల్గొనగా, ఈ ప్రభుత్వ విద్యార్థినీ తమ ప్రతిభతో రాణించి కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు డిఈవో పేర్కొన్నారు. అలాగే ఈ ఏప్రిల్ 10వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ఫైన్ కార్యక్రమంలో పాల్గొని నేరుగా రాష్ట్రపతికి తాను రూపొందించిన బహుళ ప్రయోజనకర శిరస్త్రాణం గురించి చక్కగా వివరించి, సత్తా చాటినట్లు



తెలిపారు. మన రాష్ట్రం నుంచి 9వ జాతీయ ప్రదర్శన పోటీలలో విజేతలైన 8 మంది రాష్ట్ర విద్యార్థుల నుంచి ఈ అంతర్జాతీయ కార్యక్రమంకు మన జిల్లా విద్యార్థినీ కూడా ఎంపిక కావడం విశేషమని అన్నారు. జపాన్‌కు జిల్లా నుంచి ఎంపిక కావడం పట్ల విద్యార్థినిని ప్రోత్సహించి గైడ్ టీచర్ సంపత్ కుమార్‌ను డిఇఓ డి.మాధవి, జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేడి లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈ మేరకు శనివారం నాడు వేర్వేరు ప్రకటనల్లో అభినందించారు.

# మంథని వార్త

## చంద్రగ్రహణం సందర్బంగా దేవాలయం మూసివేత

ధర్మపురి,ప్రభాతవార్త :



చంద్రగ్రహణం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని శనివారం ఆలయ అధికారులు మూసివేశారు.తిరిగి ఈనెల 29 ఆదివారం రోజున ఉదయం వేళలో సంప్రోక్షణ పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 9 గంటల నుండి భక్తులు దర్శించుకోవచ్చు అని ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు.

# తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

ముత్తారం, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్ అవినీతి పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయి ఉన్నారని, ఇక తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎఐసిసి కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ వార్డు సభ్యులు నాంసాని విజయ సదయ్య, గొర్ల శ్రీనివాస్ యాదవ్, సామ శంకర్ యాదవ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు శనివారం వారికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాక్షస పాలన



సాగుతుందని, ఈసారి ఈ రాక్షస పాలనకు తెలంగాణ ప్రజలు చరమ గీతం పాడుతారని అన్నారు. మంథనిలో సైతం మళ్లీ కాంగ్రెస్ జెండాను ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. భారీ మెజారిటీ కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, నాయకులు, అడవిశ్రీరాంపూర్ గ్రామ వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ ఉపాధ్యాక్షురాలిగా మల్లీశ్వరి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిజెపి పార్టీ జగిత్యాల పట్టణ ఉపాధ్యాక్షురాలిగా బండపెల్లి మల్లీశ్వరిని నియమిస్తూ పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పట్టణ అధ్యక్షులు అనిల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండపెల్లి మల్లీశ్వరి మాట్లాడుతూ జరుగనున్న ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపుకోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపి అర్వింద్, జిల్లా అధ్యక్షులు సత్యనారాయణరావు, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భోగ శ్రావణి, పట్టణ అధ్యక్షులు అనిల్‌లకు మల్లీశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ కార్యదర్శి ఆముద రాజు, లింగంపేట్ రాజన్న, ఉపాధ్యక్షులు మల్లేశం, గాదాసు రాజేందర్, కోశాధికారి కొక్కిన సత్యన్నతోపాటు కార్యకర్తలు ఉన్నారు.

## బిఆర్ఎస్ గూటికి బిజెపి నేత చక్రపాణి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం బిజెపి ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు తంగళ్లపల్లి చంక్రపాణి ఆయన అనుచర గణంతో శనివారం రాజారాంపల్లిలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, ఎండపల్లి సర్పంచ్ మారం జలేంధర్‌రెడ్డి, మారం జగన్‌మోహన్‌రెడ్డి, ఏలేటి చంద్రారెడ్డి, పడిదం వెంకటేష్, మెరుగు జాని, సంకోజు తిర్మల్ విశ్వకర్మ, గొడిశెల పేట, మాజీ సర్పంచ్ తంగళ్లపల్లి భవాని, విశ్వకర్మ, వెల్గటూర్ ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్, కోటిలింగాల శ్రీపార్వతి కోటేశ్వర స్వామి దేవాలయంచైర్మన్ పదిరె నారాయణరావు, బిఆర్ఎస్ పార్టీ వెల్గటూర్ మండల అధ్యక్షులు చల్లూరి రామచంద్రంగౌడ్, మహిళా విభాగం నిర్వాహకురాండ్లు, బూరగడ్డ మౌనిక, జాడి దుష్యంతరాణి, జాడి రాధ, అనేక గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్ధిక తోడ్పాటు అందించిన పిఎస్ఆర్

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాతగూడూర్ గ్రామానికి చెందిన గాలిపల్లి హన్మయ్య మృతి చెం దా రు.విష యాన్ని అంబేద్కర్ సం ఘం నాయకులు బోయిని వ ఛు, తాళ్లపల్లి కుమార్‌లు వెల్గటూర్ మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనేత పొనుగోటి శ్రీని వాస్‌రావు, దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని పాతగూడూర్ మాజీ సర్పంచ్ కొంగల చంద్రారెడ్డి ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఆర్థికంగా ఆదుకున్న పిఎస్ఆర్‌కు బాధిత కుటుంబం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్‌లో విహెచ్‌పి నాయకులు చేరిక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన విహెచ్‌పి రాష్ట్ర నాయకులు భోగ శ్రీనివాస్ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరగా పార్టీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ బిఆర్ఎస్‌పార్టీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ మంత్రి రాజేశంగౌడ్ సమక్షంలో పార్టీలో చేరిన కూసరిరెడ్డి, కుసరి అజయ్, కుసరి మధు చిట్ల గగన్, రాళ్లబండి సాయిరాం, లెక్కల కిరణ్, జంబర్తి సాకేత్, నల్ల యశ్వంత్, తదితరులు. ఈ కార్యక్రమంలో 1 వార్డు కౌన్సిలర్ కూసరి అనిల్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ కత్రోజ్ గిరి, డిష్ ప్రసాద్, కుసరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం సమర్పించిన స్వతంత్ర అభ్యర్దులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎన్నికల నిబంధనలు పకడ్బంధీగా అమలయ్యేలా మరింత ప్రత్యేక దృష్టి సారించాలని రిటర్నింగ్ అధికారిని కలిసి ధర్మపురి కేంద్రంలో వినతిపత్రం సమర్పించి పలు ఎన్నికల అంశాలు చర్చించిన స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థులు వేముల విక్రమ్‌రెడ్డి, దూడ మహిపాల్‌లు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా మరింతగా దృష్టి సారించాలని నిబంధనలు అమలయ్యేలా అదేవిధంగా నియోజకవర్గంకు సంబంధించిన ఎన్నికలు యంత్రాలు భద్రపరచిన ప్రభుత్వ కళాశాల ఆవరణంలో ముఖ్యమంత్రి సభ నవంబర్ 2న జరుగడం సరికాదని దీనిపై పునరాలోచించాలని, అనుమతి రద్దు చేయాలి లేదంటే ప్రత్యేక నిబంధనలు అమలయ్యేలా చూడాలని వారు కోరారు.

## ద్విచక్ర వాహన ప్రమాదంలో యువకుడి మృతి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని మడక గ్రామం వద్ద శనివారం సాయంత్రం జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... మడక గ్రామానికి చెందిన నోముల అన్వేష్ తండ్రి రాజేందర్ రెడ్డి అనే యువకుడు పోత్కపల్లి కి వారసంతా చూసుకోని మడకకు తిరిగి వస్తుండగా ట్రాక్టర్ ఢీకోని మృత్యువాత పడినట్లు సమాచారం. ఇతను వేములవాడ దగ్గర గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బిఆర్ఎస్ పార్టీకి మద్దతు పలికిన న్యాయవాదులు





## - మంత్రి కేటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** సీనియర్ అడ్వకేట్ తంగళ్ళపల్లి వెంకట్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలువురు అడ్వకేట్లు హైదరాబాద్‌లో మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి, బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నామని లాయర్లు తెలిపారు. ఈ సందర్భంగా మళ్లీ అధికారంలోకి రాగానే కోర్టులో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి కెటిఆర్ హామీ ఇచ్చినట్లు అడ్వకేట్లు వెల్లడించారు. ఇక్కడ టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగ రావు, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మాట్ల మధు, న్యాయవాదులు కడగండ్ల తిరుపతి, వాతపు మౌఇ, కర్రోళ్ల శంకర్, బిగుళ్ల బాబు, బర్ల శ్రీనివాస్, మాసం సుమన్, ఆన్సర్ అలీ, కంసాని రాజేష్, అక్కనపల్లి అజయ్, ప్రశాంత్, లక్ష్మణ్, వెంకట్, తిరుపతి, శేఖర్ తదితరులున్నారు.

# ఎన్నికల సిబ్బందికి శిక్షణ

## - ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వచ్చే నవంబర్ 30న కోరుట్ల,శాసనసభ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బంది శిక్షణ తరగతులను నిర్వహించుటకు ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.వచ్చే నవంబర్ 30న కోరుట్ల,జగిత్యాల,ధర్మపురి శాసన సభ నియోజకవర్గాల సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఈనెల 30,31 తేదిలలో ఆయా నియోజకవర్గ పరిధిలో సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ ఎన్నికల నిర్వహణకు 2236 మంది సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు.



# సాధారణ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## - సి విజిల్, సువిధ యాప్‌లపై అవగాహన కల్పించాలి
## - ఎన్నికల ఏర్పాట్లపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో సమీక్ష
## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్






**కరీంనగర్ ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలను సరైన ప్రణాళికతో పారదర్శకంగా నిర్వహించి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారులు సూచించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్లా, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులతో, రిటర్నింగ్ అధికారులతో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధత, ఫామ్ 6,7,8, ఎలక్టోరోల్, జండర్ రేషియో, పోలింగ్ కేంద్రాలు, చెక్ పోస్టులు, ఇతర ఎన్నికల ఏర్పాట్ల నిర్వహణ, సంసిద్ధతపై జిల్లాల వారిగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్ల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఈఓకు జిల్లా ఎన్నికల అధికారులు వివరించారు. అనంతరం సీఈఓ వికాస్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలోని నియోజకవర్గాల వారిగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వివరాలను, రాజకీయా పార్టీల నుండి కూడా సలహాలను స్వీకరించి, క్షేత్రస్థాయిలో సమీక్షించుకోవాలన్నారు. సి విజిల్ యాప్ గురించి స్వీప్ కార్యక్రమాల ద్వారా గ్రామస్థాయిలోని ప్రజల వరకు తీసుకువెళ్లి అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్ఓల ద్వారా జారీ చేసి అనుమతుల గురించి, సువిధా మొబైల్ యాప్, యూజర్ చార్జీల గురించి తెలియపరచాలనీ తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారుల నుండి తీసుకోవాల్సిన అనుమతులకు సంబంధించి రాత పూర్వకంగా తెలియజేయాలన్నారు. ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై తీసుకునే చర్యలపై జాప్యం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ రాజకీయయ పార్టీలకు సంబంధించిన పోస్టర్లు, వాల్ రైటింగ్ లేకుండా వెంటనే తొలగించాలన్నారు. జిల్లాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. పట్టుబడిన వాటిని ఎన్నికల నియావళి మేరకు సీజ్ చేయాలని, ఎన్నికల సమయంలో సామాన్యులకు ఇబ్బందులు కలగకుండా పట్టుబడిన వాటిపై బృందాల ద్వారా సమీక్షించుకుని త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్టులలో విధులు నిర్వహించే సిబ్బంది హాజరు, పనితీరును సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించాలన్నారు. ఎక్కడ బెల్ట్ షాపులు లేకుండా చూడాలని, ఇది వరకు జారీ చేసిన లైసెన్సు ఆయుదాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. గతంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన ప్రాంతాలపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించి పోలింగ్ శాతం పెంచే దిశగా కృషి చేయాలని, ఓటరు జాబితాలో డూప్లికేట్, డబుల్ ఓటర్లు లేకుండా సరి చూసుకోవాలని, ఒకే ఇంటి నెంబరుపై ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే వాటిని స్వయంగా పరిశీలించాలని తెలిపారు. ప్రజలకు ఓటు ప్రాధాన్యతను గురించి వివరిస్తునే, దివ్యాంగులు, 80 సంవత్సరాలు పైబడి పోలింగ్ కేంద్రానికి రాలేని వారికి కల్పిస్తున్న సౌకర్యాలను గురించి తెలియచేప్పేలా సదస్సులను నిర్వహించి, పిల్లల తల్లిదండ్రులు ఇతర కుటుంబ సభ్యులు ఓటు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజు జిల్లాల్లో స్వీకరించే ఫిర్యాదులు, వాటిపై తీసుకునే చర్యల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. నియోజకవర్గాలలోని గోడౌన్‌లు, షాధిఖానాలు, అనుమానిత గృహాలలో తనిఖీలు చేపట్టాలన్నారు. ఎక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు జరిగే బ్యాంకు లావాదేవిలపై దృష్టి సారించాలని, వివరాలను జిల్లా ఎన్నికల అధికారులకు బ్యాంకర్లు తెలియజేయకపోతే, ఆ వివరాలు సీఈఓ కార్యాలయాలనికి పంపించాలన్నారు. క్యూఆర్ కోడ్, సరైన పత్రాలు లేకుండా బ్యాంకులు తరలించే నగదును సీజ్ చేయడంతో పాటు వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్బన్, రూరల్ ప్రాంతాలలో బిఎల్ఓలు నిర్వహించే ఎన్నికల విధులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, వనరబుల్ పోలింగ్ ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ మొదలు కాబోతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పటిష్టమైన బందొబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు నామినేషన్‌ల ప్రక్రియను వీడియో రికార్డు చేయించాలని తెలిపారు. వచ్చే ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజు మరింత కట్టుదిట్టంగా వ్యవహరించాలని, ఎన్నికల సామాగ్రి అప్పగింత, తరలింపు సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, సీఈఓ కార్యాలయానికి ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీ సంజయ్ కుమార్ జైన్, డిఐజీ కే.రమేష్ నాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారులు ప్రఫుల్ దేశాయ్, యాస్మిన్ బాషా, ముజమ్మిల్ ఖాన్, కెమ్యా నాయక్, రామగుండం సిపి రెమో రాజేశ్వరి, ఎస్పీలు, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు
# ప్రజావాణి కార్యక్రమం తాత్కలికంగా రద్దు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహింఏ ప్రజా వాణి కార్యక్రమాన్ని తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కలికంగా రద్దుచేయడం జరిగిందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కలెక్టర్ తెలిపారు.

# ఓసిపి 3ని సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3ని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఓసిపి 3లో గుత్తేదారు పనులు నిర్వహిస్తున్న ఆర్‌విఆర్ 1 కంపెనీ ఉత్పత్తిని పరిశీలించి, ఉత్పత్తిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే నూతనంగా ఓవర్‌బర్డెన్ తొలగింపు పనులు చేపట్టనున్న ఆర్‌విఆర్ 2 గుత్తేదారు సంస్థ త్వరితగతిన పనులు ప్రారంభించే విధంగా చూడాలని, గుత్తేదారు కంపెనీ ప్రతినిధులకు తగు సూచనలు చేశారు. అలాగే ఓసిపి 3, ఓసిపి 5 గనులకు సంబంధించిన రహదారులు, బౌండరీలను పరిశీలించారు. వారి వెంట ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఓసిపి 3, 5 గనులకు సంబంధించిన అధికారులున్నారు.

# ఆధారాలు సమర్పించిన వెంటనే జప్తు చేసిన సొమ్ము విడుదల

## - కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నిర్వహించిన తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా గ్రీవెన్స్ కమిటీకి ఆధారాలను సమర్పిస్తే వెంటనే విడుదల చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు 93 లక్షల 13వేల 860 రూపాయల నగదు జప్తు చేసామని, అందులో 89లక్షల 49వేల 850 రూపాయల నగదు జిల్లా గ్రీవెన్స్ కమిటీ పరిశీలన తరువాత ఇప్పటి వరకు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నిర్వహించిన తనిఖీలలో సీజ్ చేసిన వాటిని సంబంధిత యాజమాన్యాలు ఆధారాలు సమర్పిస్తే, వాటిని జిల్లా గ్రీవెన్స్ సెల్ పరిశీలించి, ఆధారాల మేరకు విడుదల చేస్తున్నామని, జప్తు చేసిన వాటిని రిలీజ్ చేసుకోవడానికి, అప్పీలు చేయడానికి గాను, ఇతర వివరాలకు సీనియర్ ఇన్‌స్పెక్టర్ పి.సురేందర్ రెడ్డి సెల్ నెంబర్ 9182862887లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. జప్తు చేసిన 30 డీజే బాక్స్‌లకు, 3లక్షల 64వేల రూపాయలకు ఎలాంటి అప్పీలు జిల్లా గ్రీవెన్స్ కమిటీకి ఇప్పటి వరేకు రానందున రిలీజ్ చేయబడలేదని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 51 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటి వరకు 856 ఫిర్యాదుల వచ్చాయని, వాటిని పరిష్కరించామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

